జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 150 | హైదరాబాద్, మార్చి 19 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

**‘ఈ సంవత్సరం వాటాల అమ్మకం ద్వారా రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల మొత్తాన్ని సేకరించాలని తాజాగా బడ్జెట్ 2021-22 లో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థల వాటాలు అమ్మేయడంతో నేడు ఎల్ఐసి వంటి మంచి లాభసాటి సంస్థను తెరమీదకు తీసుకువచ్చారు. రూ.32.3 లక్షల కోట్లకు పైగా విలువైన ఆస్తులున్న ఈ సంస్థ వాటాలు కూడా అమ్మేయబో తున్నట్టు ప్రకటించారు.’**

# దేశభక్తా ...?

# కార్పోరేట్ భక్తా..?

- కారుచౌకగా
- రెండు లక్షల పదివేల కోట్ల సేకరణ లక్ష్యంగా ఆస్తుల విక్రయాలు
- బడ్జెట్ లోటు పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం

(మిగతా 2లో..)




హైదరాబాద్, మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని కొల్లగొట్టడం లో ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. బడ్జెట్లో లోటును తీర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మోదీ సర్కార్ లక్షల కోట్ల ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికి నిర్ణయం తీసుకుంది. రెండు లక్షల 10 వేల కోట్ల ఆదాయం రావడానికి దేశంలోనే విలువైన ప్రభుత్వ రంగ సంస్థలలోని తమ వాటా విక్రయిం చేందుకు నిర్ణయం తీసుకుంది.ఇక పోతే తెలంగాణ రాష్ట్రంలో పది వేలు అయ్యేపని 30 వేలు చూపించి తెలంగాణలోని సహజవనరులు సంపదలను కొల్ల గొడుతున్నారు. అభివృద్ధి, ఆర్థిక లోటు, సంక్షేమం పేర ప్రజల సంపదను కొల్లగొట్టుతుంటే రాజకీయ నాయకులు, కార్పొరేట్ సంస్థలు లభపడుతున్నాయని రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# తెలంగాణ బడ్జెట్ 2021-22

రాష్ట్ర బడ్జెట్ మొత్తం - రూ.2,30,825.96 కోట్లు

రెవెన్యూ వ్యయం - రూ.1,69,383.44 కోట్లు

క్యాపిటల్ వ్యయం - రూ.29,046.77 కోట్లు

రెవెన్యూ మిగులు - రూ.6,743.5 కోట్లు

ఆర్థిక లోటు అంచనా - రూ.45,509.6 కోట్లు



హైదరాబాద్, మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ 2021-22ను మంత్రి హరీశ్ రావు గురువారం శాసనసభ లో ప్రవేశపెట్టారు. ఈ ఏడాది బడ్జెట్ అంచనా మొత్తం రూ.2,30,825.96 కోట్లు. రెవెన్యూ వ్యయం రూ.1,69,383.44 కోట్లు, క్యాపిటల్ వ్యయం రూ.29,046.77 కోట్లు, రెవెన్యూ మిగులు రూ.6,743.5 కోట్లు, ఆర్థిక లోటు అంచనా రూ.45,509.6 కోట్లుగా ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కరోనా సమయంలో ఆ మహమ్మారి విసిరిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేరుస్తోందని అన్నారు. కరోనా వ్యాక్సిన్ రాకతో ఆర్థిక వృద్ధి క్రమంగా పెరుగుతోందని అన్నారు. ఇక వివిధ రంగాలకు ప్రభుత్వం కేటాయించిన పద్దు వివరాలు ఇలా ఉన్నాయి.

**2021-22 బడ్జెట్ హైలెట్స్**

రాష్ట్ర బడ్జెట్ మొత్తం - రూ.2,30,825.96 కోట్లు

రెవెన్యూ వ్యయం - రూ.1,69,383.44 కోట్లు

(మిగతా 2లో..)

## నాగార్జునసాగర్‌లో బండి సంజయ్ పాదయాత్ర!



హైదరాబాద్,మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి: నాగార్జున సాగర్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర బండి సంజయ్ నాగార్జునసాగర్ ఉపఎన్నికపై కసరత్తు ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నేతలతో ఆయన హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో సమాలోచనలు చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లో పాదయాత్ర చేసే యోచనలో బండి సంజయ్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అభ్యర్థి ఎంపికపై ఎటూ తేల్చుకోలేకపోతోన్నారని సమాచారం. టీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించాకే తమ అభ్యర్థిని ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ కేటాయింపుపై తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. నాగార్జున సాగర్ బరిలో దిగేందుకు ఇద్దరు నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగానే బండి సంజయ్‌ని అంజయ్యయాదవ్ కలిశారు. తనకే టికెట్ కేటాయించాలని కోరినట్లు సమాచారం. అటు కంకణాల నివేదితారెడ్డి దంపతులు కూడా టికెట్ ఇవ్వాలని బండిసంజయ్‌ను కోరినట్లు తెలుస్తోంది. కాగా టీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య మృతితో నాగార్జునసాగర్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గంపై దృష్టి సారించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి గత ఎన్నికల్లో నోముల నర్సింహయ్యపై పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి కూడా ఆయన్నే బరిలోకి దింపాలని నిర్ణయించింది.

(మిగతా 3లో..)

## కరోనా టెస్టులపై హైకోర్టు అసంతృప్తి

హైదరాబాద్,మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో పెరుగుతున్న కరోనా కేసులపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. కోవిడ్ టెస్టులు, చర్యలపై హైకోర్టుకు ఏజీ ప్రసాద్ నివేదిక సమర్పించారు. మార్చ్ 7, 11వ తేదీల్లో 20 వేలలోపు కరోనా టెస్టులపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆరోగ్య సిబ్బంది వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఉన్నారని ఏజీ ప్రసాద్ హైకోర్టుకు వివరించారు. రాష్ట్ర సరిహద్దులు, రైల్వేస్టేషన్లు, బస్టాండుల్లో.. 300 మొబైల్ బస్సులతో టెస్టులు చేస్తున్నామని ఏజీ ప్రసాద్ చెప్పారు. అంత్యక్రియలు, వివాహాలకు 100 మందికి మించరాదని హైకోర్టు ఆదేశించింది. ర్యాపిడ్ టెస్టుల కంటే ఆర్టీపీసీఆర్ టెస్టులు పెంచాలని హైకోర్టు చెప్పింది.

## 24 మంది విద్యార్థులకు కరోనా పాజిటివ్

రంగారెడ్డి,మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి: రాజేంద్రనగర్ ఎస్టీ బాలుర హాస్టల్‌లో 24 మంది విద్యార్థులకు కరోనా పాజిటివ్ వున్నట్లు వైద్యులు నిర్ధారించారు. కరోనా సోకిన విద్యార్థులను హాస్టల్లోనే క్వారంటైన్‌లో ఉంచారు. ఇతర విద్యార్థులను హాస్టల్ నిర్వాహకులు ఇంటికి పంపించారు.


## ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ పై కొన్ని మతోన్మాద సంస్థలవి దిగజారుడు ఆరోపణలు

- బౌద్ధ మత ప్రతిజ్ఞలో భాగంగా చదివినదానికి ఒక గొప్ప బహుజన సేవకుడిని బాధ్యుడిని చేస్తారా
- నేషనల్ ఎస్ సి,ఎస్టీ ఇంటె లెక్చువల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ అక్టోబర్ 14 1956లో 5 లక్షల మందితో బౌద్ధమతం స్వీకరించినపుడు చేసిన ప్రతిజ్ఞలే మొన్న కరీంనగర్ జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట లో జరిగిన సమావేశంలో జైభీం దీక్షలో ఉన్నవారు చదివితే దానికి ఒక గొప్ప బహుజన సేవకుడు,బహుజన పిల్లలు చదువుకుంటేనే బాగుపడతారన్న తలంపుతో బహుజనాభివృద్ధికై కృషి చేస్తున్న ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ పై కొన్ని మతోన్మాద సంస్థలు అసత్య ఆరోపణలు చేయడాన్ని బహుజన సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలిపారు నేషనల్ ఎస్ సి,ఎస్టీ ఇంటె లెక్చువల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు బహుజనుల అభివృద్ధికి విద్యనే ఒక ఆయుధం అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుని బహుజన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల ద్వారా ఒక మంచి సమాజాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కృషి చేస్తున్న గొప్ప మనిషి ప్రవీణ్ కుమార్ అని అటువంటి వ్యక్తికి సహకరించాల్సింది పోయి ఆయనపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం కొన్ని మతోన్మాద సంస్థల కుటిల నీతిని తెలియజేస్తుందన్నారు.

దూళికట్టలో బుద్ధిజం స్ఫూర్తితో జైభీం దీక్షలో ఉన్నవారు చదివిన ప్రతిజ్ఞ అది అని, ఆనాడు అంబేద్కర్ 5లక్షల మందితో ఇదే ప్రతిజ్ఞ చేసినప్పుడు మాట్లాడని గొంతులు నేడు అదే ప్రతిజ్ఞ లో పాల్గొన్న ప్రవీణ్ కుమార్ పై ఇలా మతోన్మాద వ్యాఖ్యలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. బహుజన విద్యార్థులకు విద్యావిధానంలో మెలకువలు నేర్పుతూ వారిని ఉన్నత విద్య వైపు నడిపిస్తున్న మంచి మనిషి పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ప్రవీణ్ కుమార్ ఒక్కడు కాదని ఆయన వెనక బహుజన సమాజం మొత్తం అండగా ఉందన్న విషయం గుర్తు పెట్టుకోవాలని ఆరేపల్లి రాజేందర్ తెలిపారు.



# దేశభక్తా ...? కార్పోరేట్ భక్తా..?

(మొదటిపేజీ తరువాయి)

**బడ్జెట్ లోటు నింపడానికి ప్రజల ఆస్థుల విక్రయాలు**

బడ్జెట్ లోటును తీర్చుకోవడానికి ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం ఒక విధానంగా ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంది. ఈ సంవత్సరం కూడా రూ. రెండులక్షల పదివేల కోట్లు ఈ విధంగా సంపాదిం చాలని ఆర్థిక శాఖా మంత్రి తాజాగా బడ్జెట్ 2021-22 లో ప్రతిపాదించారు. ఇందులో తాజాగా ఎల్ఐసి (జీవిత బీమా సంస్థ) కూడా వచ్చి చేరింది. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం, బడ్జెట్ అవసరాలకు వాడుకోవడం మన దేశంలో కొత్తేమీ కాదు. రెండు దశాబ్దాలకు పైగా జరుగుతూనే ఉంది. అయితే ఇప్పుడు మరింత స్పీడుగా అమలవడమే ప్రత్యేకత. 1990వ దశకంలో ఈ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు నష్టాలొచ్చే సంస్థలను ప్రభుత్వం ఎన్నాళ్ళు భరిస్తుంది. అందువల్ల అటువంటి సంస్థలను అమ్మేయడమే సరైనదని నాటి ప్రధాని పి.వి. నరసింహా రావు, అప్పటి ఆర్థిక శాఖా మంత్రి మన్మోహన్ సింగ్ వంటి వారు వాదించారు. అలా కొన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను పూర్తిగా కాని, కొంత భాగం కానీ అమ్మేశారు. తరువాత వాజ్‌పాయ్ ప్రధామంత్రిగా ఉన్న కాలంలో మరో కొత్త వాదన ముందుకు తెచ్చారు. నష్టాలొచ్చే సంస్థలను ఎవరు కొంటారు, అందువల్ల లాభాలొచ్చే వాటినే అమ్మేస్తామని. సరిగ్గా ఇక్కడి నుండే కొత్త చరిత్ర ప్రారంభమైంది. ఇలా లాభాలొచ్చే సంస్థల వాటాలు అమ్మడానికి నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఏకంగా ఒక మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసింది. గత రెండు దశాబ్దాలకు పైగా వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ పరిశ్రల వాటాల అమ్మకం, ప్రవేటీకరణ విధానాలను అనుసరిస్తూనే ఉన్నాయి. 1991-%--%92 ఆర్థిక సంవత్సరం నుండి 2018%--%-19 వరకు మొత్తం 3,47,439 కోట్ల రూపాయలు ఈ వాటాల అమ్మకం ద్వారా ప్రభుత్వం సంపాదించింది. ఈ క్రమంలో 27 ప్రభుత్వ రంగ పరిశ్రమలు పూర్తిగా మూసివేయ బడ్డాయి. మరో 26 పరిశ్రమలు అమ్మివేయడంకాని, విలీనం గాని జరిగాయి.

**లాభాల వాటాలు విక్రయాలకు శ్రీకారం**

ప్రభుత్వ .వాటాల విక్రయించినపుడూ ప్రభుత్వం ఆశించినంత ఆదాయం రాకపోవడం,అందుకు ప్రధాన కారణం ఈ వాటాలకున్న విలువకు కొనుక్కోవడానికి ఎవరూ ముందుకురాకపోవడం. దీనికి ఎదుర్కోవడానికి ప్రభుత్వం వద్ద రెండే మార్గాలు కనిపంచాయి. ఒకటి వాటాల అమ్మకాన్ని నిలిపివేయడం, రెండవది ఉన్న విలువ కంటే తక్కువకు అమ్మివేయడం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ రెండో మార్గాన్నే అవలంబిస్తోంది. ఉదాహరణకు 2003లో భారత్ అల్యూమినియం కంపెనీలో ప్రభుత్వం ఐదు వేల కోట్ల రూపాయల విలువైన తన 51శాతం వాటాను కేవలం 551కోట్ల రూపాయలకు అమ్మి వేసింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో 20 వేల కోట్ల రూపాయల విలువైన 10శాతం వాటాలను 4889 కోట్ల రూపాయలుగా చూపించి అమ్మకానికి పెట్టింది. నేడు అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలలో ప్రభుత్వ వాటా 51 శాతం వరకు దాదాపు కుదించబడింది. బాగా లాభాలొచ్చే బ్లూ చిప్ కంపెనీలలో ఇక ఏ మాత్రం వాటాలమ్మినా పూర్తిగా ప్రవేటుపరమవుతాయి. ఉదాహరణకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో 52.18, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లో 53.29, గాస్ ఆథారటీ ఆఫ్ ఇండియాలో 52.64, పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌లో 55.37 శాతం వాటాలను మాత్రమే ప్రభుత్వం నేడు కలిగి ఉంది. కంపెనీ చట్టం క్లాజ్ 45 ప్రకారం ఏదైనా పరిశ్రమలో కనీసం 51 వాటా ప్రభుత్వం కలిగి ఉంటేనే ఆ పరిశ్రమను ప్రభుత్వ రంగ కంపెనీ అవుతుంది.

**సహాయాన్ని అర్థించకుండా ఎల్ఐసి సహకారాన్ని దేశానికి అందిస్తుంది**

మోదీ ప్రభుత్వం తమ బడ్జెట్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం మరిన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమల వాటాలను అమ్మకానికి పెడుతోంది. అనేక ప్రభుత్వ సంస్థల వాటాలు అమ్మేయడంతో నేడు ఎల్ఐసి వంటి మంచి లాభసాటి సంస్థను కూడా తెరమీదకు తీసుకువచ్చారు. రూ.32.3 లక్షల కోట్లకు పైగా విలువైన ఆస్థులున్న ఈ సంస్థ వాటాలు కూడా అమ్మేస్తామని తెలిపారు. ఎంతకు తగ్గించి అమ్ముతారో ప్రభుత్వానికే తెలియాలి. రూ.5 కోట్ల పెట్టుబడి పెట్టినందుకుగాను ఎల్ఐసి ఇప్పటి వరకు ప్రభుత్వానికి రూ.20వేల కోట్ల డివిడెండు చెల్లించింది. గత ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ.2611 కోట్ల డివిడెండుగాను, 10 వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలోను ప్రభుత్వానికి చెల్లించింది. ఇదికాకఎల్ఐసి 2019 నాటికి రూ.29,84,331 కోట్లను నీటి పారుదల, హౌసింగ్ వంటి ప్రజాసంక్షేమ చర్యలకు అందించింది. ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా సహాయాన్ని అర్థించకుండా ఎల్ఐసి ఇంత సహకారాన్ని దేశానికి అందిస్తుంది.దేశంలోని వివిధ ప్రభుత్వ రంగ పరిశ్రమలు 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.20,33,732 కోట్ల ఆదాయాన్ని సమకూర్చాయి. రూ.1,59, 635కోట్ల లాభాలనార్జించాయి. రూ.76,578 కోట్లు డివిడెండ్లు, వివిధ పన్నుల రూపంలో రూ.3,50,052 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాయి. రూ.86,980కోట్ల విదేశీ మారక నిల్వలను ఆర్జించాయి. రోజూ బంగారు గుడ్లుపెట్టే బాతును చంపేసిన తెలివితక్కువవానిలా ప్రభుత్వం నేడు బంగారుబాతులాంటి ప్రభుత్వ సంస్థల వాటాలను తన రోజువారీ అవసరాలకు తెగనమ్మడం ఏ రకంగానూ సమర్థనీయం కాదు.

1) బడ్జెట్ లోటు తీర్చడానికి ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం తప్పనిసరి. వాటాల అమ్మకం ద్వారా రెండు లక్షల 10 వేల కోట్ల రూపాయలు సేకరించడం జరుగుతుంది:

**- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.**

2) ప్రైవేటీకరణకు మేము కట్టుబడి ఉన్నాము. వారసత్వంగా వస్తున్న అనే భావనతో వాటిని నడవలేము.వ్యూహాత్మక రంగాలు తప్పా లాభ ,నష్టం అనే ప్రసక్తి లేకుండా అన్ని ప్రైవేటుపరం చేస్తాము.

**: - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.**

3) విశాఖ ఉక్కు కర్మాగారం కాపాడుకునేందుకు ఉద్యమానికి పూర్తిగా మా మద్దతు ఉంటుంది ప్రభుత్వ ఆస్తులను తెగ నమ్ముకుంటే ఊరుకునేది లేదు ఇలాగే వదిలేస్తే రేపు తెలంగాణలో బొగ్గు గనులు అన్నీ విక్రయిస్తారు.

**:తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

# తెలంగాణ బడ్జెట్ 2021-22

(మొదటిపేజీ తరువాయి)

క్యాపిటల్ వ్యయం - రూ.29,046.77 కోట్లు
రెవెన్యూ మిగులు - రూ.6,743.5 కోట్లు
ఆర్థిక లోటు అంచనా - రూ.45,509.6 కోట్లు
ప్రధాన రంగాలు, సంక్షేమానికి ఇలా..
వ్యవసాయ రంగం - రూ.25 వేల కోట్లు.
సాగునీటి రంగం - రూ.16,931 కోట్లు.
డబుల్ బెడ్ రూం ఇళ్లు - రూ.11 వేల కోట్లు.
విద్యుత్ రంగం - రూ.11,046 కోట్లు.
ఆసరా పెన్షన్లు - రూ.11,728 కోట్లు.
వైద్యారోగ్య శాఖ- రూ. 6,295 కోట్లు.
హోంశాఖ - రూ.6,465 కోట్లు.
బడ్జేటేతర నిధులతో కలిపి ఆర్టీసీకి - రూ.3 వేల కోట్లు.
కల్యాణలక్ష్మి, షాదీముబారక్ - రూ.2,750 కోట్లు.
పౌరసరఫరాల శాఖ - రూ. 2,363 కోట్లు
కొత్త సచివాలయం నిర్మాణం - రూ.610 కోట్లు.
పశు సంవర్ధక, మత్స్యశాఖ - రూ.1,730 కోట్లు.
అటవీశాఖకు రూ.1,276 కోట్లు.
మెట్రో రైలు ప్రాజెక్టు - రూ.1000 కోట్లు.
సమగ్ర భూ సర్వే రూ.400 కోట్లు.
సాంస్కృతిక పర్యాటక శాఖ రూ.726 కోట్లు.
దేవాలయాల అభివృద్ధి, అర్చకులు, దేవాదాయ ఉద్యోగుల సంక్షేమం - రూ.720 కోట్లు.
ఐటీ రంగం రూ.360 కోట్లు.

**విద్యారంగంలో కేటాయింపులు ఇలా..**

పాఠశాల విద్య - రూ.11,735 కోట్లు.
విద్యారంగ అభివృద్ధికి కొత్త పథకం - రూ.4 వేల కోట్లు.
ఉన్నత విద్య - రూ.1,873 కోట్లు.

**హైదరాబాద్, ఇతర నగరాల అభివృద్ధి కోసం..**

ఉచిత మంచినీటి సరఫరా - రూ. 250 కోట్లు.
సుంకిశాల వద్ద నిర్మించే తాగునీటి ప్రాజెక్టు - రూ. 725 కోట్లు.
మూసీ నది పునరుజ్జీవం కోసం, సుందరీకరణ - రూ. 200 కోట్లు.
ఓఆర్ఆర్ పరిధిలోని కాలనీల తాగునీటి సరఫరా - రూ. 250 కోట్లు.
వరంగల్ కార్పొరేషన్ - రూ. 250 కోట్లు.
ఖమ్మం కార్పొరేషన్ - రూ. 150 కోట్లు.

**పట్టణాల అభివృద్ధికి..**

పట్టణ ప్రగతి - రూ.500 కోట్లు.
పట్టణాల్లో వైకుంఠధామాల నిర్మాణం - రూ.200 కోట్లు.
ప్రతి పట్టణంలో గజ్వేల్ తరహా మోడల్ మార్కెట్, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు - రూ.500 కోట్లు.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమానికి నిధుల కేటాయింపు ఇలా..**



సీఎం దళిత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ - రూ.1000 కోట్లు.
ఎస్సీల ప్రత్యేక ప్రగతి నిధి - రూ.21,306.85 కోట్లు.
ఎస్టీల ప్రత్యేక ప్రగతి నిధి - రూ. 12,304. 23 కోట్లు.
నేతన్నల సంక్షమం - రూ.338 కోట్లు.
బీసీ కార్పొరేషన్, అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ - రూ.1000 కోట్లు.
బీసీ సంక్షేమ శాఖ - రూ.5,522 కోట్లు.
మైనార్టీ గురుకులాల నిర్వహణ - రూ.561 కోట్లు.
మైనార్టీ సంక్షేమం - రూ. 1,606 కోట్లు.

**మహిళా, శిశు సంక్షేమానికి..**

షీ టాయిలెట్లకు - రూ.10 కోట్లు.
మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు - రూ.3 వేల కోట్లు.
మొత్తంగా మహిళా, శిశు సంక్షేమం - రూ.1,702 కోట్లు.

**ఇతర ప్రాజెక్టుల కోసం..**

రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ - రూ.750 కోట్లు.
పౌర విమానయాన అభివృద్ధి - రూ. 100 కోట్లు.
తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి మండల, జిల్లా పరిషత్‌లకు - రూ.500 కోట్లు.
ఇందులో జిల్లా పరిషత్‌లకు రూ.252 కోట్లు, మండల పరిషత్‌లకు - రూ.248 కోట్లు.
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ - రూ. 29,271 కోట్లు.
ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చే నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం రూ.5 కోట్లు.

**పరిశ్రమలు, రహదారులు, భవనాల నిర్మాణాలకు..**

పరిశ్రమల రాయితీ - రూ.2,500 కోట్లు
పరిశ్రమల శాఖ - రూ.3,077 కోట్లు
ఆర్ అండ్ బీ రోడ్లు - రూ.800 కోట్లు
పంచాయతీరాజ్ రోడ్లు - రూ.300 కోట్లు
సమీకృత కలెక్టరేట్లు, జిల్లా పోలీసు కార్యాలయాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నిర్మాణం - రూ.725 కోట్లు
ఆర్వోబీ, ఆర్‌యూబీల - రూ. 400 కోట్లు.

## జన్మభూమి రుణం తీర్చుకున్న మల్లాది యశ్వంత్ చౌదరి

**అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**



మధిర మార్చి 18 ప్రజాపాలన ప్రతినిధి : జన్మభూమి రుణం తీర్చుకున్న ఘనత ప్రవాస భారతీయులు మల్లాది యశ్వంత్ చౌదరి కే దక్కిందని సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు.మల్లాది యశ్వంత్ చౌదరి ఆర్థిక సహకారంతో 9,10 వార్డులో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ సొంత నిధులతో రహదారులు నిర్మించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న యశ్వంత్ చౌదరి మరియు మల్లాది వాసు సహిత దంపతులను ఆమె అభినందించారు కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మిర్యాల రమణ కౌన్సిలర్ కోనా ధని కుమార్ చావా వేణు దారా బాలరాజు మేకల లక్ష్మి,అద్దంకి మంజీర సర్పంచ్ పులిబండ్ల చిట్టి బాబు కర్నాటి రామారావు తుమాటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి వెంకటేశ్వర HP గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ వినియోగదారులందరికి శుభవార్త



మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి : 18 3.2021 నుండి 24.3.2021 వరకు NC/DBC మేళా అనగా కొత్త కనెక్షన్ మరియు రెండవ సిలిండర్ మేళా నిర్వహించడం జరుగుతుంది కావునా ఈ సందర్భంగా కొత్త కనెక్షన్ మరియు రెండవ సిలిండర్ తీసుకొన్న వారికీ 100/- డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుంది. మరియు ప్రతి గ్యాస్ స్టవ్ పైన కూడా 100/- డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుంది. కావునా ప్రతి ఒక్క వినియోగ దారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని మనవి.గమనిక: ఈ అవకాశం 18.3.2021 నుండి 24.3.2021 వరకు మాత్రమే.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 08749 273499. 9573542059

## పోడు భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదు...CPM



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండలం .ప్రజా పాలన .స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చీమలపాడు బిక్షం పోడు పరిరక్షణ కమిటీ కన్వీనర్ బానోత్ ధర్మాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామం లో ఉన్న సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చెప్పిండు. మరోవైపు ఫారెస్ట్ అధికారులు సాగులో పోడుపు రైతులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జెసిబి తో పోడు భూములలో మొక్కలు నాటడానికి ఫారెస్ట్ అధికారులు ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తున్నారు. మండలంలోని సూరారం. రాజా రావు పేట .వినోబానగర్ .పాపకొల్లు .రాంపురం .తదితర గ్రామాల్లో ఫారెస్ట్ అధికారులు ఆగడాలకు హద్దే లేదు. పోడు సాగు రైతుల జోలికి వస్తే ప్రజా ఉద్యమం తప్పదని అన్నారు . పోడు సాగు దారులు కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ముఖ్యమంత్రి చెప్పిన విధంగా స్థానిక అధికారులు పోడు రైతుల భూములకు సమగ్ర సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊడల వెంకటేశ్వర్లు. జి వెంకటి .ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్ .ఎస్ఎఫ్ఐ మండల నాయకులు యశ్వంత్ .తదితరులు పాల్గొన్నారు

## IFTU రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల ను జయప్రదం చెయండి.ఇఫ్టూనెత యన్ .సంజీవ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాపాలన :ఈ నెల 20.21 న సెంటినరి కాలని రామగిరి మం పెద్దపల్లి జిల్లా లొ రాష్ట రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చెయాలని కొరుతు ఈ రొజు స్తానిక కార్యాలయం లో ముఖ్యకార్యకర్తల సమావెశం లో %ఉట్బ% జిల్లా ఉద్యక్షులు యన్ .సంజీవ్ మాట్లాడుతు కెంద్ర.రాష్ట ప్రభుత్వాలు కోవిడ్ 19 .మహమ్మరిని ఆసరా చెసుకుని కార్పొరేట్లకు లాభం చెకూర్చె చర్యలకు దిగిందని అనారు.ఏడు సంవత్సరాల పిన్న వయసు లో రైల్వేస్టేష న్లొ చాయి అమ్మానన్న మ్మొడి.నెడు 70 ఏళ్ల తర్వాత ,వంద సంవత్సరాల చరిత్ర ఉన్న రైల్వేలను అమ్మకానికి పెట్టాడని అనారు.బిస్ ఎన్ ఎల్ .బ్యాంక్ .%శ్రీఅఎ% బొగ్గు గనులను భారత్ పెట్రొలియం తదితర రంఘాలను తెగనమ్మ డానికి పునుకుంనాడని ద్వజమేతాడు.దేశభక్తి గురించి బీరాలు పలికిన బీజేపీ ప్రభుత్వం నగ్నంగా విదేశి పెట్టుబడులకు ఎర్రతివాచీ పరిచి ఆహ్వానిస్తున్నది అనారు.రక్షణ రంగాన్ని కూడా వదలకూండా ప్రవెటికరించడం లో మ్మొడి మనసు లొ ఉన్న మన్ కీ బాత్ అనారు.8 గంటల పనిని 12 గంటల పని దినాలుగా మార్పు కు పునుకొవటం దారునమని అనాడు.గత పాలకవర్గాల కన్నా నేడు బీజేపీ పాలకులు కార్పొరేట్ల సేవకులమని నిరుపించు కోవడానికి తహతహలాడి పోతునారని అనారు.కెంద్ర ప్రభుత్వం అనుసరిస్తు కార్మిక వ్యతిరెఖ విదానాలకు నిరసనగా ఉద్యమాలు చెయాలసిన అవసం ఉందని అనారు.పెదపల్లి లో జరిగె రాష్ట రాజకీయ శిక్షణతరగతులను జయప్రదం చెయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు.ఈ సమావెశం లొ ఏరియ అద్యక్షులు పి.సతీష్ నాయకులు యం.చంద్రశేఖర్ .క్రిష్టనాగలక్ష్మి.నర్సింహా.పద్మ.సంధ్య.మరియలు పాల్గొనారు.

## నాగార్జునసాగర్‌లో బండి సంజయ్ పాదయాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా జానారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. అటు టీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. నోముల నర్సింహయ్య సతీమణికే ఆ పార్టీ అధినేత ఛాన్స్ ఇస్తారా?... మరో లీడర్‌ను ఎంపిక చేస్తారా అనేది చూడాలి.

## డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లైన్ మార్పు..నేలకొండపల్లి కోదాడ మీదుగా కొత్త లైన్




పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 18 మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ అలైన్‌మెంట్‌ను మార్చామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ మేరకు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బుధవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆపరేషనల్, వాణిజ్యపరమైన అవసరాల రీత్యా లైన్ అలైన్‌మెంట్‌ను నెలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచెర్ల మీదుగా మార్చామని,సర్వే చేపడుతున్నామని చెప్పారు.

## దంతాలపల్లి మండల కేంద్రంలో మీ సేవ కేంద్రం ఏర్పాటు



మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం ప్రజాపాలన : దంతాలపల్లి మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయం ఖమ్మం టూ వరంగల్ హైవే ప్రక్కన మీసేవ కేంద్రంను ప్రారంభించిన తాసిల్దార్ మహమ్మద్ అబిద్ అలీ మరియు ఎస్సై బానోతు వెంకన్న ,పెద్దముప్పారం గ్రామానికి చెందిన భూపతి కార్తీక్ అనే యువకుడు మీ సేవ కేంద్రం ఏర్పాటు చేసుకున్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ మీసేవ కేంద్రం ను నడిపించు కోవాలి ఆలోచనతో దంతాలపల్లి కేంద్రంలో ఏర్పాటు చేశానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్శనాల శుష్మిత , %=×% బాబు,%పీూజ% నెమ్మది యకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 న ప్రారంభమయ్యే సిపిఎం జిల్లా పాదయాత్ర ను జయప్రదం చేయండి



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి ఈనెల 23 నుండి ఏప్రిల్ 22 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగు సిపిఎం జన చైతన్య పాదయాత్ర ను జయప్రదం చెయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేముల మహేందర్ పిలుపునిచ్చారు ఈరోజు స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి మద్దెల రాజయ్య తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పెండింగులో ఉన్న బునాది గాని కాల్వ,పిలాయిపల్లి కాల్వ ధర్మారం కాల్వ బొల్లెపల్లి కాల్వ, పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ గత రెండు సంవత్సరాలు గా మంజూరై పెండింగులో ఉన్న పెన్షన్లు ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన 3 ఎకరాల భూమి పంపిణీ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే వేగవంతం చేయాలని జిల్లా కేంద్ర ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని ప్రతి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని వలిగొండ నుండి అరూర్ స్టేజి వరకు గుంతలమయమైన బిటి రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర ఈనెల 23 న రామన్నపేట లో ప్రారంభమై ఏప్రిల్ 22 న భువనగిరి లో ముగుస్తుందని వారు అన్నారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్ అధ్యక్షతన జరుగగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కూర శ్రీనివాస్, వాకిటి వెంకట్ రెడ్డి,మొగిలిపాక గోపాల్,కందాడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎంపీడీఓ కు జేపీఎస్‌లు వినతిపత్రం



గొల్లపల్లి, మార్చి18 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండలపంచాయతి కార్యదర్శులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వారి సమస్యలు విన్నవిస్తూ జేపీఎస్ లు ఉపాధిహామీ ఇతర అదనపు పనిఒత్తిడి భారాన్ని తగ్గించి ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించాలని మరియు ప్రోభిషన్ కాలాన్ని రెండుసంవత్సరాలు తగ్గించి రెగ్యులర్ చేయాలని కోరుతు జేపీఎస్ లు ఎంపీడీఓ జనార్ధన్ కు వినతిపత్రం సంర్పించారు.సంగారెడ్డి జిల్లాలో జేపీఎస్ జగన్నాదం పనిభారం ఒత్తిడి తట్టుకోలేక చనిపోయినందుకు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి అతనిఫోటోకు పూల మాలలువేసి ఆత్మకు శాంతి కలగాలని నివాళ్ళు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ లాంటి సంఘటన మళ్ళీ జగకుండా ప్రభుత్వం సానుకూల దృష్టి తోపరిశీలించి తగున్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరెడ్డి సూపరెండేంట్ రవీందర్ రావు సమస్త కార్యదర్శులు ఉపాధిహామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



వెల్గటూర్, మార్చి 18(ప్రజా పాలన ప్రతినిధి). : వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పార్వతీ కొటేశ్వరస్వామి హుండీ లెక్కింపు గురువారం ఆలయ కమిటీ చైర్మన్ పదిరా నారాయణ రావు, ఈ ఓ మారుతీ రావు,ఆధ్వర్యంలో లెక్కించారు. ఆదాయం 1,40,129 రూపాయలు, ప్రత్యేక దర్శనం,అభిషేకాల ద్వార రూ.70, 500 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.సర్పంచ్ లు మౌనిక,యాగండ్ల తిరుపతి,ఆలయ ధర్మకర్తలు బోనగిరి సత్తయ్య,కనపర్తి సుధాకర్ రావు,నులిగొండ కళావతి, దాసరి లింగయ్య,ఎల్కటూరి తిరుపతి, బిడారి మొండయ్య,అర్చకులు సంజీవ్ శర్మ,నాగరాజు శర్మ,హర్ష శ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిజ్ఞలు అవగాహన సదస్సులు



సారంగాపూర్, మార్చి 18 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పోషణపై ప్రతిజ్ఞ కారేక్రమాలు నిర్వహించారు. దివాన్ గర్భవతులు బాలింతలు శిశు నుండి 6 సంవత్సరాల పిల్లల యొక్క తల్లిదండ్రులు పెంచే విధానం పిల్లల యొక్క బరువు ఎదుగుదల మరియు కోలతలు కోలవడం పౌష్టికాహారం పరిసరాల పరిశుభ్రత తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్య పరీక్షలు బాలింత కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు భర్తలు కాపాడుకునే జాగ్రత్తలు గురించి సలహాలు సూచనలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాల నడిపితే చర్యలు:ఎంఈ.వో బత్తుల భూమయ్య



వెల్గటూర్, మార్చి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం లోని ప్రాథమిక పాఠశాలలు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తరగతులు నడిపితే చర్యలు తప్పవని అని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య హెచ్చరించారు. మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల ను గురువారం ఎం. ఈ.వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోవిద్ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు ఎట్టి పరిస్థితుల్లో ప్రాథమిక తరగతులు నడప వద్దని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ప్రాథమిక పాఠశాలలు నడిపినట్లు దృష్టికి వస్తే డి.ఈ.ఓ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన



వలిగొండ ప్రజాపాలన మండల పరిధిలోని వేములకొండ అంగన్ వాడి కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా సూపర్ వైజర్ టి శోభారాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌషకాహారం తీసుకొన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు యం వెంకటేశ్వరమ్మ,ఎన్ ఆగమ్మ,పి సువర్ణ,గర్భిణీలు,తల్లులు పాల్గొన్నారు.

## పార్టీకే కాదు పార్టీ ద్వారా వచ్చినపదవులకు కూడా రాజీనామా చేయాలి



మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి : విలేకరుల సమావేశంలోవైస్ చైర్మన్ శీవిద్యాలత, శీలం వెంకటరెడ్డి వ్యవహారశైలిపైమున్సిపల్ చైర్మన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూడివూాండ్ %ుతీం% పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎందరుపోయినా పార్టీకినష్టంలేదని, ఎవరైనా పార్టీసిద్ధాంతలకు కట్టుబడియాల్సిందే అన్నారు. ఎవరైనా %తీం%నాయకత్వంఅడుగుజాడలో నడవాలసిందేనని,మేమంతా కమల్ రాజ్ గారిఅడుగుజాడలోనడవల్సిందేఅనిమున్సిమున్సిపల్ చైర్మన్లలత గారుఅన్నారు. వెంకటరెడ్డి దంపతులకు%ుతీం% లో ఉన్న గుర్తింపుఏ పార్టీలో లభించలేదని,కానీ హైదరాబాద్ వెళ్లిషర్మిల ను కలిసి పార్టీలోచేరతామని,మధిర మున్సిపాలిటీ లో తగిన గుర్తింపు లేదనీ,అనడం, చెప్పడం సహేతుకం కాదన్నారు. ఏ వార్డుకు పనుల విషయంలో వివక్షచూపలేదన్నారు. ప్రోటోకాల్ విషయంలోవైస్ చైర్మన్ కుఎప్పుడూ అగౌరవంగా చూడలేదన్నారు. వారి పరిసరాలలోపారిశుధ్య కార్మికులుచేసిన పనికి గురర్తింపుగా శీలందంపతులు సన్మానంచేయాలనుకున్న మాట నిజం కాదా!రాజకీయాల్లోపదవులుశాశ్వతం కాదని,విలవులు పాటించాలనిఆమె హితవు పలికారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ లు వై వి అప్పారావు మేడికొండ కళ్యాణి గద్దల మాధురి సయ్యద్ ఇక్బాల్ మాధవి కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావురి శ్రీనివాస రావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు టిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్ ఎర్రగుంట రమేష్ ఓంకార్ కిరణ్ ఆరి గిశ్రీనివాస్.

## అయ్యు బేకరీ నీ ప్రారంభించిన... మేయర్



బాలాపూర్ : ప్రజాపాలన :బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్ లో అయ్యు బేకరీ ని మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇంత మంచి బేకిరి ఇక్కడ పెట్టడం వల్ల స్థానికులకు పుట్టినరోజు వేడుకలకు కేక్ గాని తీయటి తినుబండారాలు వివిధ సందర్భాల్లో నేతి మిఠాయి లాంటి దగ్గర్లో ఉన్న బేకరీ ఉండడం ఎంత దూరం వెళ్లాల్సిన అవసరం లేదని కొనియాడారు. బేకరీ యజమాన్య సభ్యులు మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి స్థానిక కార్పొరేటర్ శోభ ఆనంద్ రెడ్డికి, లిక్కి మమతా కృష్ణారెడ్డికి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి, లిక్కీ కృష్ణ రెడ్డి, అయ్యూ బేకరీ యజమాన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 19 మార్చి 2021

# ఫీజు రాయితీపై మీనమేషాలేమిటి?

'మంచి విద్య ఉన్నచోట మంచి సమాజం ఉంటుంది.
మంచి సమాజం ఉన్నచోట మంచి విద్య ఉంటుంది'

నేటిమన విద్య వ్యవస్థ ఎలా జీవించా లో మనకు నేర్పడం లేదు. కనీసం జీవించడానికి కావాల్సిన భృతి కోసమైనా చదువుకుందామంటే నాణ్యమైన విద్యను పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం ఇవ్వలేకపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు రోజు రోజుకు దిగజారుతున్నాయి. విద్యారంగం పై ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉన్నత విద్యారంగం ఇప్పటికే కుదేలైపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సకల రంగాలతో పాటు విద్యారంగానికి పెద్ద పీట వేయచ్చని భావించిన ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎందరో కన్న కలలు కలలుగానే మిగిలిపోయినాయి. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు, నిర్లక్ష్యానికి గురైన విద్యారంగాన్ని పూర్తిగా పునర్ నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే టీఆర్ఎస్ పార్టీ అధికాంరలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. నారాయణ, చైతన్య లాంటి కార్పోరేట్ విద్యాసంస్థలకు రాయితీలు ఇచ్చింది. అనుమతులు, వసతులు సక్రమంగా ఉన్నా లేకున్నా అధికార పార్టీ అండదండతో అవి యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.

దళిత, బహుజన వర్గాల పిల్లలు ఇప్పటికీ ఉన్నత విద్యకు దూరంగా ఉన్నారు. నూటికి పదిశాతం మంది మహిళలు సైతం ఉన్నత విద్యను అందుకోలేక పోతున్నారు. నేడు చదువుకోవడమంటే 'చదువుకొనడం' అనే అర్థంగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. కెజి నుంచి పిజీ వరకు ఉచిత విద్యా, కామన్‌స్కూల్ విద్యావిధానాన్ని ప్రవేశపెడతామని అసెంబ్లీ ఎన్నికల ముందు టీఆర్ఎస్ వాగ్దానం చేసింది. కార్మికుని పిల్లలైనా కలెక్టరు పిల్లలైనా ఒకే బడిలో చదవాలని పదేపదే ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల పిల్లలకు, రైతు కూలీల పిల్లలకు విద్యను అందకుండా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత పాలకుల విధా నాల మూలంగా రాష్ట్రంలో ప్రాథమిక విద్య భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. 48 శాతం పాఠశాల ల్లో తాగునీరు లేదు. 89 శాతం పాఠశాలల్లో కంప్యూటర్లు లేవు. 39 శాతం స్కూల్స్‌లో పిఈటిలు లేరు. 33 శాతం స్కూల్స్‌లో ఆటస్థలాలు లేవు. 22 శాతం స్కూల్స్‌లో గ్రంథాలయాలు లేవు. 24,702 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. భర్తీపై శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వ విధానాల వల్ల గవర్నమెంట్ స్కూల్స్‌లో డ్రాపౌట్స్ రేటు పెరిగిపోతుంది.

రోజురోజుకు పెరుగుతున్న జనాభా అవసరాల ప్రకారం స్కూల్స్ పెంచి వాటికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కాని 4000 ప్రభుత్వ పాఠశాలలు మూసివేయుటకు ప్రభుత్వం నిర్ణయించుకోవడం ఆశ్చర్యకరం. పిల్లలు పాఠశాలలో చేరడం లేదని చెప్పుతున్న ప్రభుత్వం మూలకారణాలను విస్మరిస్తుం ది. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ స్కూల్స్‌లో అధికశాతం ఆడపిల్లలే చదువుతున్నారు. తల్లిదండ్రులు అబ్బాయిలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురైతే అధికంగా నష్టపోయేది వెనుకబడిన తరగతులకు చెందిన ఆడపిల్లలే. ప్రభుత్వ నిబద్ధత లోపించడం వలన ఇంగ్లీషు మీడియం విద్య నవ్వులపాలు అవుతోంది. ఉపాధ్యాయు లు లేక, మౌలిక సదుపాయాలు లేమితో పాటు పర్యావేక్షణాధికారాలు తగినంత మంది లేని పరిస్థితి నెలకొంది. 33జిల్లాలకు కేవలం 7 జిల్లాల్లో మాత్రమే డిఇవోలు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో అటు ఇంగ్లీషు భాష నైపుణ్యం సాధించలేక ఇటు తెలుగు భాష చదవడం, రాయడం రాని పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌లో కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల ద్వారా బోధన సాగుతుంది. ఈ ఖాళీలను భర్తీ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఉన్నత విద్యలో 12,857, స్కూల్ ఎడ్యుకేషన్‌లో 24,702 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ విశ్వ విద్యాలయాల అభివృద్ధి, మైనింగ్ యూనివర్సిటీ, వెటర్నరీ యూనివర్సిటీ, గిరిజన మహిళ యూనివర్సిటీలు మొదలైనవి ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ప్రభుత్వ రంగంలోనే పాఠశాల ఉన్నత విద్యా నిర్వహించడం ద్వారానే విద్యారంగం బలోపేతం అయితుంది. పేద వర్గాలకు విద్యను దూరం చేసే ప్రయివేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టవలసి ఉంది.

ఉదాహరణకు కొన్ని గురుకులాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించబడ్డాయి. ప్రభుత్వం కేవలం మచ్చుకోసం అక్కడక్కడ ఇటువంటి మోడల్ స్కూల్స్‌ను, గురుకులాలను నిర్వహిస్తూ 90 శాతం పైగా ఉన్న విద్యార్థులను వివక్షకు గురిచేస్తోంది. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి 30 శాతం నిధులు కేటాయించాలని ఏనాడు కొఠారి కమిషన్ తేల్చి చెప్పింది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యా బడ్జెట్ 7 శాతం ఉండగా తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ కెటాయింపు 6.2 శాతానికి దిగజారింది. ఏ ప్రభుత్వం కూడా బడుగు బలహీన వర్గాల పిల్లల భవష్యత్ కోసం చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.

రాష్ట్రంలో 10,549 పైగా ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి. వీటిలో 2000 కార్పొరేట్ స్కూల్స్ ఉన్నాయి. మొత్తం స్కూల్స్‌లో 58 లక్షలమంది చదువుతుండగా 31 లక్షల ప్రైవేట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. కరోనా మహమ్మారి కారణంగా 2020-21 విద్యా సంవత్సరానికి తీవ్ర నష్టం జరిగింది. ఆన్‌లైన్ క్లాసులు జరుగుతున్నా సరే పేద, మధ్యతరగతి విద్యార్థులు వాటిని అందుకోలేకపోతున్నారు. అంత శ్రద్ధ ఉన్న ప్రభుత్వం స్కూల్ పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్‌గానీ, ట్యాబ్‌గాని ఇవ్వలేకపోయింది. అత్యధిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు కూడా ఆన్‌లైన్‌లో విద్యాబోధన చేయగలిగే వసతులు కలిగి లేవు. వాటిని అందుకోగలిగే స్థితిలో విద్యార్థులు లేరు. కరోనా వైరస్ ప్రజల ప్రాణాలను బలిగొంటుంటే పాలకుల విధానాల మూలంగా విద్యార్థుల తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు.

కరోనా కాలంలో ప్రైవేట్ విద్యాసంస్థలు అసలు నిర్వహించకున్నా, అరకొరగా నిర్వహించినా సరే ఫీజులు మాత్రం వసూలు చేస్తున్నారు. ఫీజులు పెంచవద్దనే జీవో నెం. 46 ను ప్రభుత్వం గతంలో విడుదల చేసింది కాని ఫీజుల పెంపుదల, వసూలు యథేచ్ఛగా కొనసాగుతోంది. కరోనా కాలంలో కార్పొరేట్ విద్యాసంస్థలు తమ సిబ్బంది జీతాలలో విపరీతమైన కోతలు విధించారు. ఇతర నిర్వహణ సంబంధమైన ఖర్చులు తగ్గిపోయినాయి. కాని విద్యార్థుల నుంచి యథావిధంగా ఫీజుల వసూలు చేస్తున్నారు. కరోనా ప్రభావం వల్ల ఆర్థికంగా చితికిపోయిన పేద, మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజుల నియంత్రణ, మినహాయింపుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇంత వరకు ఏ ప్రకటన చేయలేదు! ఇప్పటికే విద్యా సంవత్సరంలో 80 శాతం కాలం గడిచిపోయింది. ఇక మిగిలింది పరీక్షల కాలం మాత్రమే. మొత్తం ఫీజులు చెల్లించాలని ప్రయివేటు యజమాన్యాలు విపరీతమైన ఒత్తిడి పెంచినాయి. కరోనా కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలకు ఆయా ప్రభుత్వాలు ఉద్దీపన పథకాలు ప్రకటించాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం లేకుండా ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్యాకేజీ ప్రకటించాలి. 2020%--%-21 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం ఫీజులు రద్దు చేసి పేద, మధ్యతరగతి వర్గాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. కర్ణాటక రాష్ట్రం ఇప్పటికే ఫీజు రాయితీ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం 50 శాతం ఫీజు రాయితీని వెంటనే ప్రకటించాలి. ఇందుకు అవసరమైన మొత్తాన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వమే చెల్లించాలి. ఇప్పటికే గ్రామాలలో బడి పిల్లలు చదువుకు దూరమైనారు. నేటి పరిస్థితుల్లో ప్రతి విద్యార్థికి అవసరమైన ట్యాబ్‌ను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి.

# లైంగిక నేరాలలో రాజకీయ నేతలు

సెక్స్‌కుంభకోణాల కారణంగా అనేక మంది రాజకీయ నాయకులు తమ రాజకీయ జీవితాన్ని అర్ధంతరంగా ముగించాల్సి వస్తోంది. అర్థంతరంగా రాజకీయ జీవితాన్ని ముగించిన నేతల జాబితాలో తాజాగా కర్ణాటక రాష్ట్ర మంత్రి రమేష్ జర్కిహోళి చేరారు. సెక్స్ కుంభకోణం ఆరోపణల నేపథ్యంలో ఆయన మంత్రిపదవికి రాజీనామా చేశారు. కర్ణాటకలో గతంలో కూడా అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి చెందిన ఇరువురు శాసన సభ్యులు సెల్‌ఫోన్‌లో నీలి చిత్రాలు చూస్తూ పట్టుపడిన సంఘటన గుర్తుండే వుంటుంది. 2005లో ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు సంజయ్ జోషిపై వచ్చిన సెక్స్‌పరమైన వార్తలు ఆర్ఎస్ఎస్‌తోపాటు బిజెపి పరువు ప్రతిష్టలను కూడా మంటకలిపాయి.

ఈ తరహా ఆరోపణలు గతంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పార్లమెంటు స్థాయీ సంఘం ఛైర్మన్ అభిషేక్ సింఘ్వీ గురయ్యారు. ఈయన ఒక మహిళా న్యాయవాదితో శృంగారంలో వున్నట్టు ఒక మీడియాలో ప్రత్యేక కథనం ప్రసారం కావడంతో ఆయన తాను నిర్వహిస్తున్న అన్ని పదవులకు రాజీనామా చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధిగా నిత్యం విలేకరుల సమావేశం నిర్వహించే సింఘ్వీ ఈ సంఘటన తర్వాత కనీసం విలేఖరుల ముఖం చూపించే ధైర్యం కూడా చేయలేకపోతున్నారు. యూట్యూబ్‌లో పెట్టిన సిడి, టెలివిజన్ ఛానల్‌లో ప్రసారమైన దృశ్యాలన్నీ మార్ఫింగ్ చేసినవేనని చెబుతున్న ప్పటికీ అదే విషయాన్ని విలేకరుల సమావేశం లో స్వయంగా వివరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మానసిక దుర్భలత్వంతో వ్యవహారించిన ఇటువంటి అంశాలను కూడా రాజకీయంలో భాగం చేయాలని కొంతమంది నేతలు ప్రయత్నించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కర్ణాటక అసెంబ్లీ నీలి చిత్రాలు చూస్తూ పట్టుబడిన సంఘటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి యెద్యూరప్ప ఆ సంఘటనను ఖండించడానికి బదులుగా 'నీలి చిత్రాలు మీ ఇంట్లో చూడటం లేదా' అంటూ తాము చేసిన తప్పును మొత్తం సమాజానికి ఆపాదించడం ద్వారా నిస్సిగ్గుగా ప్రయత్నం చేశారు. నైతిక సూత్రాలు, భారతీయత గురించి నిత్యం జపంచేసే భారతీయ జనతాపార్టీ నేతలు ఈ వ్యవహారంపై మౌనం వహించారు. గుడ్డికంటే మెల్ల మేలు అన్నట్టుగా సింఘ్వీ వ్యవహారాన్ని ఆనాడు కాంగ్రెస్‌పార్టీ సమర్ధించకపోవడం అభినందించతగిన అంశం. అంతేకాకుండా సింఘ్వీ రాజీనామాను ఆమోదించడంలో కూడా కాంగ్రెస్‌పార్టీ సముచితంగానే వ్యవహారించింది.



విదేశాలలో రాజకీయ నాయకుల శృంగార జీవితాలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. 1992లో నాటి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ తన కార్యాలయ ఉద్యోగిని మోనికా లెవెన్స్‌కీ జరిపిన రాసలీలకు ఆయన రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా భారీగా మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 2011లో సంవత్సరంలో ఒక మహిళకు వక్షోజాలను నగ్నంగా చూపిస్తున మరో మహిళ ఫోటో పంపిన ఘటన నేపథ్యంలో ఛెరిస్‌లీ అనే అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అమెరికా తాజా మాజీ అధ్యక్షులు ట్రంప్‌పై కూడా సెక్స్ సంబంధమైన ఆరోపణలు వచ్చాయి. 2008లో న్యూయార్క్ గవర్నర్‌గా పనిచేసిన ఎలోట్ స్పిట్జర్ వేశ్యలకు వేల డాలర్లు ఖర్చుచేసినట్టు వచ్చిన ఆరోపణలకుగాను పదవికి రాజీనామా చేశారు. అమెరికాతోపాటు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలలో రాజకీయ నేతలు సెక్స్ కుంభకోణాల కారణంగా అభాసుపాల య్యారు. రాజకీయ నాయకుల చీకటి కోణాలను వెలుగులోకి తెస్తూ వారి జీవితాలపై అనేక సినిమాలు కూడా రూపొందాయి.

సమాజంలో ఆదర్శంగా ఉండవలసిన రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు సెక్స్ విషయంలో దుర్భలత్వంతో వ్యవహారించడానికి కారణాలపై పలు పరిశోధనలు జరిగాయి. నాయకత్వ లక్షణాలు కలిగినవారే రాజకీయాలలో రాణించి అధికారంలోకి వస్తారు. దాంతో అటువంటి వారిలో తాము ఏదైనా చేయగలమని, తమకు తిరుగులేదనే స్వభావం వస్తుందని, ఆ స్వభావంతోనే సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కుంటారని అమెరికాకు చెందిన రాబర్ స్మితర్ అనే సైకాలజిస్ట్ వ్యాఖ్యానించారు. ఈయన సెక్స్ కుంభకోణాలలో అప్రదిష్టపాలైన రాజకీయ నేతల వ్యక్తిత్వాలపై పరిశోధనలు చేశారు. శ్రుతి మించిన అత్మవిశ్వాసంతో మీడియాతో సహా ఏ నిఘా వ్యవస్థనైనా తాను చక్కబర్చగలననే భావన వారిలో వుంటుంది. అనవసర ప్రసంగాలు చేయడం, ఇతర వ్యక్తిగత అంశాల పట్ల అమితాసక్తి ప్రదర్శించడం, ఇతరులను మోసగించాలనే భావన, విచక్షణ లేకుండా వ్యవహరించడం వంటి లక్షణాలు కూడా వీరిలో వుంటాయి. అమెరికాలోనే కాదు మన దేశంలో కూడా సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కున్న నేతల వ్యవహారశైలి గమనిస్తే ఈ పరిశోధన నిజమేనని పిస్తోంది. నాయకత్వ స్థానాలలో ఉన్నవారు వ్యవహారాలను ఫెయిర్‌గా నిర్వహించడం, ఇతరులను గౌరవించడం, స్వయం నియంత్రణతో వ్యవహరించడం, మానసిక ఒత్తిడి తట్టుకోకలిగి వుండటం, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడం ద్వారా అధిగమించవచ్చునని ఆయన సూచించారు. కొంతమందిలో ఏదో సాధించాలనే తపన ఉంటుంది. వీరు అమితాసక్తితో జీవిస్తుంటారు. ప్రతి అంశాన్ని సవాల్‌గా తీసుకొంటారు. తమపై తమకు పూర్తి పట్టువుందనే భావనలో వుంటారు. వాస్తవానికి వస్తే అవి కేవలం భావనలు మాత్రమే. జీవితంలో వాస్తవ విరుద్ధంగా వ్యవహరిస్తారు. తమపై తమకు అమిత విశ్వాసం వుండటం వ్యక్తిత్వ లోపంగా పరిగణించాల్సి వుంటుంది. వ్యక్తిత్వ లోపాలు కలిగినవారు కూడా చపలచిత్తంతో వ్యవహరిస్తారని లాస్ ఏంజిల్స్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఫ్రాంక్ ఫార్లే వ్యాఖ్యానించారు. బెల్లం చుట్టూ ఈగలు మాదిరిగా అధికారంలో వున్న ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ అనేక మంది చేరతారు. అలా చేరే వారిలో స్వార్థంతో వచ్చేవారితోపాటు సహాయం కోరివచ్చే సామాన్యులు వుంటారు. వచ్చేవారు ఎటువంటి వారైనా నాయకత్వస్థానంలో ఉన్న నేతలు విచక్షణతో వ్యవహారించాలి. అందుకు భిన్నంగా తమవద్దకు వచ్చిన అమాయకుల అవసరాలను లేదా వారి బలహీనతలను ఆసరా చేసుకొని తమకున్న అధికారంతో అనైతిక లైంగిక చర్యలకు పాల్పడటం క్షమించరాని నేరం. ఇటువంటి నేరాలకు పాల్పడే చపలచిత్తులను, మానసిక లోపం కలిగినవారిని ప్రజలు చైతన్యంతో సామాజికంగా బహిష్కరించాలి. అనైతికంగా వ్యవహరించినవారు ప్రజాప్రతినిధులైతే వారి ప్రజాప్రాతినిధ్యం రద్దు అయ్యేవిధంగా, ప్రభుత్వ అధికారులైతే వారిని ఉద్యోగ బాధ్యతల నుంచి బర్తరఫ్ చేసే విధంగా ప్రజాప్రాతినిధ్యచట్టాన్ని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను సవరించాల్సిన అవసరం ఉంది.

# ప్రైవేటీకరణకు మార్గమే లిస్టింగ్!

కేంద్రప్రభుత్వం ఎల్ఐసి.ని లిస్టింగ్ చేస్తామని గత ఏడాది బడ్జెట్‌లోనే ప్రకటించింది. ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఉద్యోగులు ఏడాది నుంచి ఉద్యమిస్తున్నారు. లిస్టింగ్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిద్దాం. ఏదైనా సంస్థను లిస్టింగ్ చేయడం అంటే, అందులో వాటాలను షేర్ మార్కెట్‌లో అమ్మడం. 1956లో పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా ప్రభుత్వరంగ సంస్థగా ఆవిర్భవించిన ఎల్ఐసి ఇప్పటిదాకా 100% ప్రభుత్వ సంస్థగానే ఉంది. ప్రభుత్వం ఎల్ఐసిలో వాటాలు అమ్మాలని నిర్ణయించడం వలన, ఎల్ఐసిలో ఉన్న ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహారించాలి. కేంద్రప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని దేశీయ స్టాక్ మార్కెట్‌లోనే గాక, విదేశీ స్టాక్ ఎక్ఛ్సేంజిలో కూడా లిస్టింగ్ చేసే ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ఆర్థికమంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న 'దీపం'కు సలహాదారులుగా డెలాయిట్ కంపెనీ, ఎస్‌బిఐ కాప్స్ కంపెనీలను నియమించింది. సెబీ మార్గదర్శకాల ప్రకారం ఏ సంస్థను స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేయాలంటే,దానిలో ఉన్న వాటాలలో కనీసం 25% పబ్లిక్ ఇష్యూ రూపేణా విడుదల చేయాలి. ఎల్ఐసిలో ఐపిఓ సందర్భంగా ఈ నిబంధనకూ మినహాయింపు ఇచ్చారు. ఎల్ఐసిలో పెట్టుబడులు ఉపసంహరించాలంటే ముందుగా సంస్థలో ఆస్తుల మూల్యాంకనాన్ని ప్రభుత్వం చేపట్టాలి. ఇప్పుడు ప్రభుత్వం మూల్యాంకనం జరపడానికి మిల్లిమాన్ సంస్థను నియమించింది. ఎల్ఐసి అధీనంలో ఉన్న ఆస్తులు, సమీకరిస్తున్న నూతన వ్యాపారాన్ని పరిగణనలోకి తీసుకుని కొన్ని అక్చురీ సంస్థలు ఎల్ఐసి నిజవిలువను రూ.9 లక్షల కోట్ల నుండి 11 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేస్తున్నాయి. ఇందులో 10% వాటాలు విక్రయించినా, రూ.80 వేల కోట్ల నుండి 1 లక్ష కోట్ల రూపాయలు ప్రభుత్వానికి సులభంగా సమకూరుతాయి. అందుకే గతంలో 5 నుంచి 10% వాటాలు మాత్రమే అమ్ముతారని ప్రచారం జరిగినా,నేడు 25% పైబడి అమ్మే ఉద్దేశంతోనే ఎల్ఐసి చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. ఎల్ఐసి చట్టానికి ప్రభుత్వం ప్రతిపాదించిన 27 సవరణలు పరిశీలిస్తే ,ప్రస్తుతం ఎల్ఐసికి ఉన్న రూ.100 కోట్ల మూలధనాన్ని రూ.25 వేలకోట్ల ఆథరైజ్డ్ కాపిటల్ (అనగా 2500 కోట్ల షేర్లు, షేర్ ముఖ విలువ రూ.10 రూపాయల చొప్పున) కింద పెంచుతారు. ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా రాబోయే ఐదేళ్లలో ఎల్ఐసీలో 75% మేరకు ఉంచుకోవాలని, ఆ తర్వాత 51 శాతం వాటాకి పరిమితం కావాలని ఆ సవరణలలో ప్రస్తావించారు. అంటే, చాలా స్పష్టంగా 5 ఏళ్ళకాలంలో ఎల్ఐసిలో 49% వరకు ప్రభుత్వ పెట్టుబడులు అమ్మి వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

ఎల్ఐసిలో ఐపిఓ చేపట్టడం, ఎల్ఐసి ప్రైవేటీకరణ కాదని, కేవలం వాటాలు అమ్మడం మాత్రమే అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ పార్లమెంట్‌లో పేర్కొన్నారు. ఒకప్రక్క 5 ఏళ్లలో 49% వాటాలు అమ్మడానికి మార్గం సుగమం చేసి, ఇది ప్రైవేటీకరణ కాదని చెప్పడం సమంజసమా!! ఇది సంస్థ ప్రైవేటీకరణ దిశగా పడిన తొలి అడుగుగా మనం భావించాలి. నిజానికి ఎల్ఐసి ఆస్తుల మార్కెట్ విలువ, బుక్ వాల్యూ కన్నా అనేక రేట్లు ఎక్కువ ఉంటుంది. ఎల్ఐసి తాజా బాలన్స్ షీట్ ప్రకారం ఎల్ఐసి భౌతిక ఆస్తుల విలువ రూ.2500 కోట్లు మాత్రమే.ముంబైలో ఉన్న ఎల్ఐసి కేంద్ర కార్యాలయం మార్కెట్ విలువే సుమారు 2,000 కోట్ల పైమాటే!! ఈ అనుభవాల దృష్ట్యా, లిస్టింగ్ వల్ల ఎల్ఐసి నిజవిలువ బహిర్గత మవుతుందనేది భ్రమ మాత్రమే!! ఎల్ఐసిలో ఎంత మేర వాటాలు అమ్మాలని ఇంకా నిర్ణయించుకోలేదని ప్రభుత్వం చెప్తోంది. ఎల్ఐసిలో వాటాలను అమ్మగా వచ్చిన సొమ్మును ప్రభుత్వం పాలసీదారుల ప్రయోజనాలకు వెచ్చిస్తుందా? ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటుందా!! అలా చేస్తే పాలసీ దారుల ప్రయోజనాలకు భంగకరం కాదా? 2021%--%-22 బడ్జెట్ గణాంకాలు పరిశీలించినప్పుడు పెట్టుబడుల ఉపసంహారణ రూపేణా సుమారు రూ.1,75,000 కోట్లు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కనుక, ఎల్ఐసిలో వాటాలను అమ్మగా వచ్చిన నిధులను ఆర్థిక లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వం వాడుకోబోతోందని స్పష్టంగా అర్థం అవుతుంది.

ఏడాదికి 3.5 లక్షల కోట్ల నుండి 4.5 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టగల రిజర్వ్ నిధులు కలిగిన ఎల్ఐసి సంస్థకు ఎలాంటి నిధుల కొరత లేదు. ఎల్ఐసి సంస్థ నిర్వహ ణకు గానీ, విస్తరణకు గానీ ఇంతవరకు ఒక్క రూపాయి సహకారం అందించలేదు. భవిష్యత్‌లో ఆ అవసరం కూడా లేదు. ఎల్ఐసి చరిత్ర చూస్తే 1956లో కేంద్రప్రభుత్వం రూ.5 కోట్లు మూల ధన పెట్టుబడి పెట్టిన దరిమిలా ఇప్పటిదాకా ఎల్ఐసి తన స్వీయ శక్తితో 32 లక్షల కోట్ల రూపాయల ఆస్తులు సమకూర్చుకుంది తప్ప, ప్రభుత్వ సాయాన్ని ఏనాడూ కోరలేదు.

ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సవరణల మూలంగా మిగులు పంపిణీ విధానం కూడా పాలసీదారుల ప్రయోజనాలకు ప్రతికూలంగా ప్రభావితం అవుతుంది. ఒకప్రక్క పాలసీ దారుల ప్రయోజనాలకు గండి కొడుతూ, మరొకప్రక్క పాలసీ దారులకు ఐపిఓలో భాగంగా 10% షేర్లు ఇస్తామని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఎల్ఐసి అథరైజ్డ్ క్యాపిటల్ రూ.25,000 కోట్లకు పెంచుతారు గనుక, 10% షేర్లు విక్రయించినా, రూ.2500 కోట్ల విలువైన షేర్లు అమ్ముతారు. అంటే 10 రూపాయల ముఖవిలువ కలిగిన, 250 కోట్ల షేర్లను ఐపిఓ రూపేణా మార్కెట్‌లోకి విడుదల చేస్తారు. వీటిలో 10% అంటే 25 కోట్ల షేర్లు పాలసీ దారులకు ఇస్తామని ఆశ పెడుతున్నారు. ఒకప్రక్క 40 కోట్ల పాలసీదారుల ప్రయోజనాలకు గండి కొడుతూ, మరొకప్రక్క షేర్లు ఇస్తామని చెప్పడం అసంబద్ధం!

లిస్టింగ్ వల్ల ఎల్ఐసిలో పారదర్శకత మెరుగుపడుతుందనే ప్రభుత్వ వాదన అసంబద్ధం. ఎల్ఐసి ఒక పారదర్శక సంస్థ, సమర్థమ్కైన బోర్డు నిర్వహించే సంస్థ. ఎల్ఐసి ప్రతి త్రైమాసికంలో బహిరంగ ప్రకటనల ద్వారా సంస్థ పనితీరును బహిర్గత పరుస్తుంది. అలాగే ప్రతి నెల రెగ్యులేటర్ ఐఆర్‌డిఎకి తన పనితీరు నివేదికలను సమర్పిస్తుంది. అలాగే పార్లమెంటు పరిశీలన కోసం తన జమా ఖర్చులు,ఎకౌంటు పుస్తకాల ను ఉంచుతుంది. ఇంత పారదర్శకంగా ఈ సంస్థ పని చేస్తున్నప్పుడు ఇంకేం పారదర్శకత కావాలి? 'సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్' సంస్థ నిర్వహించిన ట్రాన్స్పరెన్సీ ఆడిట్లో ఎల్ఐసి 'గ్రేడ్ ఎ' (97%)గా నిలిచింది. ఎల్ ఐసి నిరర్థక ఆస్తులు గణనీయంగా కేవలం 0.33% మాత్రమే!

ఒకసారి ఎల్ఐసిను లిస్టింగ్ చేస్తే బోర్డ్‌లోకి ప్రయివేటు, విదేశీ మదుపుదారులు అడుగుపెట్టడమే గాక, సంస్థకు ఇప్పటిదాకా లేని లాభాపేక్ష ఎజెండా ముందుకు వస్తుంది. అంటే లిస్టింగ్ వలన 130 కోట్ల ప్రజల, 40 కోట్ల పాలసీ దారుల ప్రయోజనాల కంటే 3%గా ఉన్న సంస్థాగత మదుపుదారుల లాభాపేక్షకు పెద్దపీట వేయవలసి వస్తుంది.

మన దేశంలో మొత్తం %సవమ్ఫ్% అకౌంట్లు దాదాపు 4 కోట్లు ఉంటే, అందులో కేవలం 0.95 అకౌంట్లు చురుకుగా ఉన్నాయి. లిస్టింగ్ చేయటం వలన దేశంలో కొద్ది మంది ధనికులు, విదేశీ పెట్టుబడిదారులకు మాత్రమే లాభాలు మెరుగుపడతాయి. ఇది దేశ విశాల ప్రయోజనాలకు, పాలసీ దారుల ప్రయోజనాలకు ఏమేరకు ఉపయోగం? లిస్టింగ్ వలన 5 నుండి 10% వాటాల విక్రయాలు మాత్రమే అనే ప్రచారం ఒక భ్రమ అని ఇప్పటికే అర్థం అయ్యింది. ఇప్పటికే ప్రభుత్వం, నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు అనేక ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను పెద్ద ఎత్తున అమ్మడానికి రంగం సిద్ధమైంది. ఎల్ఐసిను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేస్తే, అది కొద్ది మంది కార్పొరేట్లకు, ధనిక మదుపుదారు లకు తప్ప దేశ ప్రయోజనాలకు ఎటువంటి ప్రయోజనం లేదు. ఒకసారి లిస్టింగ్ అయితే షేర్ హోల్డర్స్ ప్రయోజనాలకు తప్ప దేశ ప్రయోజనాలకు పని చేయడం సాధ్యం కాదు. బంగారు బాతు లాంటి ఎల్ఐసిలో లిస్టింగ్ రూపేణా జరుగుతున్న ప్రహసనం, బంగారు గుడ్ల కోసం బాతు ప్రయోజనాలు దెబ్బతీయనుందా అని అనేక మంది ఆర్థిక నిపుణులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా, ప్రభుత్వం లిస్టింగ్ ప్రతిపాదన విడనాడి, ఎల్ఐసి బలోపేతానికి చర్యలు చేపడితే అది పాలసీ దారులకు శ్రేయస్కరం.

# మున్సిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జనంమనిషి జంజనం




**చీరాల(ఒంగోలు), ప్రజా పాలన ప్రతినిధి :** : అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో 6వ వార్డు కౌన్సిలర్, జనం మనిషి జంజనం శ్రీనివాస రావు మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా 13వ వార్డు కౌన్సిలర్ బొనిగల జైసన్‌బాబు ఎన్నికయ్యారు. తొలుత ఇటీ వల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో, గెలిచిన కౌన్సిలర్లు చే ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బొనిగల జైసన్‌బాబు లను,చీరాల ఎవ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసిపి యువనేత కరణం వెంక టేష్, మిగిలిన కౌన్సిలర్లు, అధికారులు,తమ శుభాకాంక్షలు తెలియజేసి వారిని అభినందించారు. ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ వి.యేసయ్య కౌన్సిలర్ ల ప్రమాణస్వీకారంకార్యక్రమం నిర్వహించారు. చేనేత సామాజిక వర్గాల్లో మంచిపట్టు ఉన్న వ్యక్తిగా, చేనేతలకు ఆప్తునిగా, చీరాల ప్రజలకు ఆత్మీయుడిగా, జనం మనిషిగా పిలవబడే, ఏఎంసీ మాజీ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, ప్రజలతో మంచి అవినాభావసంబంధాలు కలిగి, పదిమందికి సహాయపడే మనస్తత్వంఉన్న మార్కెట్ జంజనం,కమిటీ చైర్మన్ గా కూడా పని చేశారు.ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయినా, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆయన వీడలేదు. పార్టీకి తనవంతు సేవలను అందిస్తూ, అందరికీ తలలో నాలుకలా పేరుపేరునా ఆప్యాయంగా పలకరించే వ్యక్తి , జనం మనిషి గా పిలుస్తుంటారు అంటే అతిశయోక్తి కాదు.ఎవరికి ఎటు వంటి సమస్యవచ్చినా తానున్నానంటూ, ముందుకువచ్చే, ప్రజా సంక్షేమాన్ని కోరే శ్రీనివాసరావు వంటి వ్యక్తి, మున్సిపల్ చైర్మన్ పదవిని అలంకరించడం ద్వారా,పురపాలక సంఘాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

– ఎంపిక చేసిన వైసీపీ హైకమాండ్ చీరాల మున్సిపల్ ఛైర్మన్ గా ఆరో వార్డు కౌన్సిలర్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ గా పదమూడో వార్డు కౌన్సిలర్ బొనిగల జైసన్ బాబు లని, ఎంపిక చేసి వైసీపీ హైకమాండ్ అధికారిక జాబితా విడుదల చేసింది.వీరిద్దరూ టిడిపి నుండి వైసిపిలోకి వచ్చిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం వర్గీయులు. వీరిలో శ్రీనివాసరావు రెండోసారి కౌన్సిలర్ గా ఎన్నిక కాగా, జైసన్ బాబు మొదటిసారి గెలుపొందారు. ఛైర్మన్ శ్రీనివాసరావు సుదీర్ఘకాలం టీడీపీలో ఉన్నారు. ఆయన మొన్ననే ఎమ్మెల్యే బలరాంతో కలిసి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2009లో చీరాల లో టీడీపీఅభ్యర్థిగా అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఆమంచి.కృష్ణమోహన్,చీరాల పరిరక్షణ సమితి తరఫున కౌన్సిలర్‌గా గెలి చారు. ఆమంచితో పాటు టీడీపీలో కొనసాగారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్ సిఫార్సుతో ఏఎంసీ ఛైర్మన్ అయ్యారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శ్రీనివాసరావు, ఆమంచిని వీడి, టీడీపీ అభ్యర్థి కరణం బలరాం గెలుపునకు కృషి చేశారు. ఆయనతో పాటే వైసిపిలోకి వచ్చారు. ఇప్పుడు బలరాం సహకారంతో,మున్సిపల్ ఛైర్మన్ కాగలిగారు.

# చరిత్ర రికార్డులు తిరగరాసిన.. ఆ ఇద్దరు కౌన్సిలర్లు...




**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీఎమ్మెల్యే ఆమంచికృష్ణమోహన్ ఆశీస్సులతో,స్వతంత్ర అభ్యర్థులు గా పోటీ చేసి అఖండవిజయాన్ని సాధించి, ఆ ఇద్దరు కౌన్సిలర్లు చరిత్ర రికార్డులు తిరగరాశారు. ఒకరు 25వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి సురేష్ నాయుడు కాగా, మరొకరు చిన్నవయసులోనే 22వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఎంటెక్ విద్యార్థిని గాజుల ప్రశాంతి.

**– మెజారిటీ సాధనలో పాపిశెట్టి రికార్డు**

నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తూ, వారికి చేదోడువాదోడుగా నిలిస్తే, ఫలితం ఎలా ఉంటుందన్నది, పాపిశెట్టి సురేష్ నాయుడు నిరూపించారు. 25వవార్డు నుండి, ఇండిపెండెంట్ గా పోటీచేసిన పాపిశెట్టి సురేష్‌నాయుడుకు ఆ వార్డ్ ప్రజలు బ్రహ్మరథంపట్టారు. దాదాపు వెయ్యిఓట్లకు పైగా మెజారిటీతో, సురేష్ నాయుడు గెలవడమే, ఆయనకున్న ప్రజాదరణకు నిదర్శనం. పట్టణంలో అత్యధిక మెజారిటీ సురేశ్ కి దక్కింది. (మొదటి స్థానం సాధించిన ఉల్లిపాయల సుబ్బయ్యకు ప్రత్యేక పరి స్థితుల్లో అది సాధ్యపడింది) ఫ్యానుగుర్తుపై పోటీ చేసిన అభ్యర్థి బరిలోఉన్నా కూడా, సురేష్ వైపే 25వవార్డు ప్రజలు మొగ్గారు. ఇందుకుకారణం, ఆయన వారితో మమేకంకావడమేననది నిర్వివాదాంశం.మాజీఎమ్మెల్యే ఆమంచి విధేయుల్లో ప్రథమ వరుసలో నిలిచే, పాపిశెట్టి రాజకీయ ప్రయాణమంతా ఆయనతోటే సాగుతోంది.

– 22వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఎంటెక్ విద్యార్థిని గాజుల ప్రశాంతి అతి చిన్న వయసులోనే తండ్రి గాజుల శ్రీహరి ప్రోత్సాహంతో, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆశీస్సులతో,22వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన ఎంటెక్ విద్యార్థిని గాజుల ప్రశాంతి అఖండ విజయాన్ని సాధించి రికార్డు సృష్టించారు. గాజుల ప్రశాంతి చీరాల మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా అఖండవిజయం సాధించడం గమనార్హం.

# శ్రీ సద్గురు మహాత్మా బడేసాహెబ్ తాత దర్గా సంస్థానం చరిత్ర



గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్:- కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామం లో సుమారు 327 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన భక్తులకు ఇష్టదైవంగా మహిమాన్వితుడు గా మత సామరస్యానికి ప్రతీకగా కుల మతాలకతీతంగా భక్తులచే పూజలు అందుకుంటూ "లికోరి మొక్కిన వారికి కొంగు బంగారంగాలి" "శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాత్మా బడేసాహెబ్ తాత స్వాముల"వారి సజీవ సమాధి మహారాజ యోగిగా గంజహళ్లి దర్గా దివ్య సన్నిధానం లో వెలసి ఉన్నారు.

జింద్ ఏ సాహెబ్, బియ్యము లకు రెండవ సంతానంగా జన్మించిన, శ్రీ బడే సాహెబ్ స్వాముల "వారి కోరిక మేరకు కడప జిల్లా పొదల కందుకూరు ,నుండి వలస వచ్చి తెర్నేకల్ కొండ మాధవ స్వామి ,ఆదేశానుసారం గంజహళ్లి గ్రామం చేరుకొని, గ్రామ పట్వారి నాగిరెడ్డి సూచనపై గ్రామంలో "ముల్లగిరి", నిర్వహిస్తూ జీవనం చేసినారు.. శ్రీ స్వాములవారు తన చిన్నతనం నుండి దైవిక చింతనతో వేద జ్ఞానం కలిగి ఉండి తన యోగాభ్యాసం కొరకు ఎన్నో ప్రదేశాలు సంచరించి ఎందరో యోగుల సహచర్యం జ్ఞానంతో పాటు "శ్రీశైల సిద్ధరామ గుహలో" ఎందు సుమారు 12 సంవత్సరాల పాటు యోగ విద్యను అభ్యసించి పిదప 12 సంవత్సరాల గురు శధనతో ప్రతి దినం గద్వాల రాకపోకలు సాగించే "శ్రీ గద్వాల తిమ్మ గురుడు స్వాముల "వారి దగ్గర శిష్య గన్యుడుగా కొనసాగి, బ్రహ్మజ్ఞాన ఉపదేశం పొంది గురు పీట పరంపరను కొనసాగించారు.

వాయిస్:: అనంతరం స్వగ్రామం తోపాటు చుట్టుపక్క గ్రామ ప్రజలకు ఎన్నో మహిమలు చూపుతూ సంసార యోగం తో పాటు సేద్యం చేస్తూ జీవనం సాగించారు......."

ఇలా ఉండగా ఒకరోజు ఒకే సమయంలో అనేక మంది రైతుల పొలాల్లో రైతు పక్కనే ఉండి కూలి పని చేసి అందరి చేత వేనోళ్ళ కొనియాడారు ". అలాగే తన సంసారం రహిత్యంలో భాగంగా తాను వీడుకుతున్న " మగ్గం గుంత లోనే". " కాశీ, రామేశ్వరం, తిరుపతి ,వంటి పుణ్యక్షేత్రాలు దర్శింప చేసి బ్రాహ్మణులకు మరియు చేనేత కుటుంబాలకు ఇష్ట దైవంగా పూజలు అందుకున్నారు...... అలాగే కులమతాలకు అతీతంగా తన శిష్య వర్ణాన్ని విస్తరించారు...

వాయిస్:: ఇలా ఉండగా తన వైవాహిక జీవితంలో కూడా ఒకే యువతిని ఆమె యొక్క మూడు జన్మలో కూడా శ్రీ స్వాములవారి పరిణయమాడి, తెర్నేకల్ కొండ మాధవ స్వామి వరంతో పుత్ర సంతానమైన "శ్రీ ఉస్సేన్ సాహెబ్" పొందినారు..



గ్రామంలో శ్రీ హుస్సేన్ సాహెబ్ ద్వారా బిందు సంతతి పెంపొంది ప్రస్తుతం ఏడవ తరంవారు దర్గా వీ ం ా ది ్ వ తే ం లం గా వంశపారంపర్యంగా కొనసాగుతూ ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ సప్తమి రోజున శ్రీ స్వాములవారి ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నారు.....

వాయిస్:: గ్రామంలో శ్రీ స్వాముల వారి యొక్క అనుమతి కట్టుబాట్లు మేరకు. 1. గ్రామంలో పాలు అమ్మ రాదు మరియు కొనరాదు.

2. గోవధ నిషేధం

3. గ్రామ పొలిమేరలో చెరుకు పండించే రాదు...

4. పశుగ్రాసం ఎవరు తగలబెట్టే రాదు...

వంటి పలు ఆచారాలను ఇప్పటికీ గ్రామం మొత్తం పాటిస్తూ శ్రీ స్వాముల వారి ఆదేశాలను తుచ తప్పకుండా ఆచరిస్తూ ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నారు...

ఆహ్వానించువారు ముని,మనవడు సయ్యద్ చిన్న మూడ్గోల్

# సత్తనపల్లి మున్సిపల్ కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకారం



**సత్తనపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున గెలిచిన నలుగురు అభ్యర్థులు షేక్ జానీ భాష. కటకం రామకృష్ణ .కంభంపాటి అబ్రహం తురక మేరీ గ్రేస్‌లు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్ సభ్యులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా. పట్టణ పార్టీ కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ. మాజీ కౌన్సిలర్ మామిడి గజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ ముగింపు



**రాజుపాలెం ప్రజా పాలన ప్రతినిధి :** రాజుపాలెంలో ఉన్న వీఆర్వో సంస్థ వారు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు వేడుక కార్యక్రమంనికి పాల్గొన్న రాజుపాలెం మండల వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు వేపురి శ్రీనివాసరావు గారు రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్ గారు చౌటపాపాయపాలెం సర్పంచ్ వల్లాల నాగరాజు మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# సత్తెనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం



**సత్తనపల్లి, ప్రజా పాలన ప్రతినిధి :** కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు అంబటి రాంబాబు, ఆర్డీవో విజయభాస్కర్, తహసీల్దార్ రమణ కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఎన్నికలలో గెలిచిన 31 మంది (24 వైసీపీ), (4 టీడీపీ),(1 జనసేన),(2 ఇండిపెండెంట్లు) కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించిన కమిషనర్ శ్రీనివాసరావు మున్సిపల్ చైర్మనుగా సీనియర్ పొలీటీషన్ చల్లంచర్ల సాంబశివరావు సతీమణి శ్రీమతి లక్ష్మి తలసి, వైస్ చైర్మనుగా షేక్ నాగుల్ మీరాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిల్ సభ్యులు

ఎమ్మెల్యే అంబటి కామెంట్స్...

సత్తెనపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు కౌన్సిలర్లందరు పార్టీలకతీతంగా కృషి చేయాలి. నిధులను అనవసరపు ఖర్చులకు కాకుండా, అవసరమైన వాటికే వీనియోగించాలి. పట్టణంలో ముఖ్యంగా శానిటైషన్ కొరత వున్నది పట్టణాన్ని పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్క కౌన్సిలర్ ముందుకు రావాలి. ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్ళాలి.

# వైయస్ కు నివాళి అర్పించి.. ప్రమాణ స్వీకారానికి...

**– పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళిన ఆమంచి కౌన్సిలర్లు**



**చీరాల(ఒంగోలు), ప్రజా పాలన ప్రతినిధి :** స్థానిక హైస్కూల్ రోడ్ లోని చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి, ఆమంచి వర్గానికి చెందిన కౌన్సిలర్లు తరలివెళ్లారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆశయాలకనుగుణంగా, నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో చీరాల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పరిచేందుకు తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు తదుపరి జై జగన్ జై ఆమంచి జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమానికి ర్యాలీగా తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మార్పు గ్రిగొరీ ప్రముఖ న్యాయవాది కర్నేటి రవి మాజీ మున్సి పల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు, ఏఎంసి డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు, గుద్దంటి సత్యనారాయణ, గాజుల శ్రీహరి, యాతం మేరిబాబు, యాతం.క్రాంతి, కౌన్సిలర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు

# సర్పంచుల కీర్తి ప్రతిష్టలు పెరగాలంటే వైకుంఠధామాల నిర్మాణం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 ( ప్రజా పాలన ): గ్రామాలలో సర్పంచులకు మంచి పేరు రావాలంటే వైకుంఠదామల నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు తెలియజేసినారు. గురువారం మర్పల్లి మండలంలోని సిరిపురం, కోత్లాపూర్, బూచన్పల్లి, దామస్తపూర్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠదామాల నిర్మాణపు పనులను మార్చి 25 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత సర్పంచ్ లకు, అధికారులను ఆదేశించారు. నిర్మాణపు పనుల పూర్తి బాధ్యత గ్రామ సర్పంచులదే అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనున్నందున అసంపూర్తిగా ఉన్న పనులకు నిధులు రావని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసిన వారికి బిల్లులు కూడా త్వరగా చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ పథకం క్రింద గ్రామాలలో ఎంత మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారని వారికి ఎంత కూలీ డబ్బులు చెల్లిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో దాదాపు 250 మంది కూలీలు పని చేస్తున్నారని, ప్రతి రోజు 190/- రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందని సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేసినరు.

ఉపాధి హామీ కూలీలు అందరు పనికి వచ్చేటట్లు చూడాలన్నారు. కూలీ రూ. 190/- నుండి 237/- కు పెంచాలని, గ్రామాలలో దండోరా వేయంచి అందరు కూలీలు పనికి వచ్చేలా చూడాలని తెలిపారు. కూలీలకు %ూ=ూ% పాకెట్లు, మంచి నీటి సదుపాయంతో పాటు ఎండ తీవ్రంగా ఉన్నందున షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడంలేదని గ్రామస్తులు తెలుపగా, గ్రామ కార్యదర్శులు, ఎంపీవో లు గ్రామాలలో పారిశుధ్య పనులను పరిశీలించాలని ఆదేశించారు. మళ్ళీ వచ్చేసరికి గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం బూచేనెల్లి గ్రామంలో కమ్యూనిటీ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనంలను పరిశీలించారు. పండ్ల మొక్కలు బెంచీలు ఏర్పాటు చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ బాబు, మండల స్పెషల్ ఆఫీసర్ వరప్రసాద్, %ూ=% ఇంజనీరింగ్ అధికారులు, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లు మల్లయ్య, జైపాల్ రెడ్డిలు, ఎంపీవో, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాకాసితండా సి సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన బాలాజీ నాయక్



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 18 :ఖమ్మం జిల్లా:- తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని రాకాసితండా లో సీసీ రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర బాలాజీ. శంకుస్థాపన నిర్వహించడం జరిగింది దశాబ్దాలుగా రాకాసి తండా ప్రజల కోరిక మేరకు. సి సి రోడ్డు నిర్మించడం జరిగినందుకు హార్షం వ్యక్తం చేశారు అజ్మీర బాలాజీ మాట్లాడు అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధి లో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు మోహన్ యువజన కాంగ్రెస్ మండల నాయకుడు భూక్యా దేశ నాయక్ మరియు రవి అజ్మీర దేశ్య శ్రీను సంగ లక్ష్మయ్య ఉప్పలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి జాగ్రత్తల పట్ల అవగాహణ సదస్సు



ప్రజాపాలస - క్యాతనపల్లి, 18 మార్చి 2021 : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సి హెచ్ పి కార్మికులకు ఏరియా వైద్యాధికారి లోక్ నాథ్ రెడ్డి వేసవి కాలం తీసుకోవల్సిన జాగ్రత్తలపట్ల అవగాహన కల్పించారు. అనంతరం గురువారం ఆయన మాట్లాడారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గడం తో వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని తెలిపారు. నీరు తగ్గడం వల్ల కిడ్నీలో రాళు ,, మూత్రపిండాల వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని అన్నారు. క్రమం తప్పకుండా రోజుకు 6 లీటర్ల నీరు తీసుకోవాలని సూచించారు. అలసటగా ఉన్నప్పుడు ఉప్పు, చక్కెర కలిపిన ద్రావణం లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని సేవించాలని అన్నారు. కార్మికులకు రక్తపోటు వచ్చిన సమయంలో చల్లని ప్రదేశంలోకి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రామ్మోహన్, డిఎం చెరువు శ్రీనివాస్, డివైఎస్ ఈ చంద్రమౌళి, పిట్ సెక్రెటరీలు శ్రీనివాస్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాది వాసు సవిత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన భట్టి



మధిర, మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి:మల్లాది వాసు సవిత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినిలి ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, దారా బాలరాజు కర్నాటి రామారావు పాల్గొన్నారు. అనంతరం మల్లాది యశ్వంత్ చౌదరి ఆర్థిక సహకారంతో 9,10 వార్డులో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆమె ప్రారంభించారు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకున్న ఘనత ప్రవాస భారతీయులు మల్లాది యశ్వంత్ చౌదరి కే దక్కిందని సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పేర్కొన్నారు.మల్లాది యశ్వంత్ చౌదరి ఆర్థిక సహకారంతో 9,10 వార్డులో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆమె ప్రారంభించారు సొంత నిధులతో రహదారులు నిర్మించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న యశ్వంత్ చౌదరి మరియు మల్లాది వాసు సహిత దంపతులను ఆమె అభినందించారు కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మిర్యాల రమణ కౌన్సిలర్ కోనా ధని కుమార్ చావా వేణు దారా బాలరాజు మేకల లక్ష్మి,అద్దంకి మంజీర సర్పంచ్ పులిబండ్ల చిట్టి బాబు కర్నాటి రామారావు తుమాటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మల్లాది వాసు సవిత దంపతులకు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు మరియు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేటగాళ్ల ఉచ్చులో పడి రైతు మృతి



మంచిర్యాల జిల్లా ,మార్చి18, ప్రజాపాలన ప్రతినిధి : మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని పొలాల్లో అటవీ జంతువుల కోసం వేటగాళ్లు వేసిన ఉచ్చుకు రైతు బలయ్యాడు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన రైతులు మేకల శంకర్, నారాయణ ఇద్దరూ కలిసి కట్టెలు అమ్మడానికి ఎడ్లబండిలో విగామ్ గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో వారు దారి తప్పారు. ఎడ్ల బండి దిగి దారి వెతుకుతుండగా పత్తి చేను వద్ద బిగించిన ఉచ్చుకు శంకర్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.వెంటనే తేరుకున్న నారాయణ గ్రామానికి వెళ్లి సమాచారం అందించాడు. తాండూరు సీఐ బాబూరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉచ్చు బిగించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వేసవి కాలంలో నీటి ఎద్దడిని నివారించాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్**

ఆసిఫాబాద్ జిల్లా(ప్రతినిధి, ప్రజాపాలన) : రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అధికారులు, నాయకులు,నీటి ఎద్దడిని నివారించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాలలో ఎండాకాలం వచ్చిందంటే జిల్లాలోని ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో వర్షాధార నీటి పైనే వారి జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. గుట్టల లోని చెలిమెల నుండి వచ్చే నీటిని తాగి అవసరాలు తీసుకుంటున్నారని అన్నారు. కానీ అధికారులు, నాయకుడు, ప్రజల పట్ల నిర్లక్ష్యం చేస్తూ బాధ్యతలు మరిచి పోతున్నారన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రజలు నీటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జాడి మల్లన్న, నాయకులు కార్తీక్, రామయ్య, లు ఉన్నారు.






## రాఖీ కట్టించుకుంటే బెయిల్' తీర్పు రద్దు

**అపోహలు సృష్టించే ఉత్తర్వులు ఇవ్వొద్దన్న సుప్రీం**

న్యూఢిల్లీ, మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి:లైంగిక వేధింపుల కేసులో నిందితుడు బాధితురాలితో రాఖీ కట్టించుకుంటే బెయిల్ ఇస్తామని గతేడాది మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఇలాంటి కేసుల్లో అపోహలు సృష్టించే ఉత్తర్వులు ఇవ్వొద్దని ఆదేశించిన న్యాయస్థానం.. ఆ తీర్పును కొట్టివేసింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతేడాది తన పొరుగింట్లో ఉండే మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అతడిని పోలీసులు అరెస్టు చేశారు. 2020 ఏప్రిల్ నెలలో నిందితుడు బెయిల్ కోసం దరఖాస్తు చేశాడు. ఈ పిటిషన్‌ను విచారించిన మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్.. అతడికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బాధితుడు రక్షాబంధన్ నాడు తన భార్యతో కలిసి బాధితురాలి ఇంటికి వెళ్లాలని, ఆమె చేతితో రాఖీ కట్టించుకుని రూ. 11వేలు ఇవ్వాలని షరతు పెట్టింది. ఆమె కుమారుడికి రూ. 5వేలు ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈ షరతుపై తీవ్ర దుమారం రేగింది. బెయిల్ తీర్పును సవాల్ చేస్తూ కొంతమంది మహిళా న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్‌పై గతేడాది అక్టోబరులో విచారణ జరిపిన న్యాయస్థానం.. బెయిల్ తీర్పు, నిందితుడి విడుదలను నిలుపుదల చేసింది. తాజాగా ఆ ఉత్తర్వులను రద్దు చేసింది.

## కేరళ వైద్యంతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**చేవెళ్ల సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి,**
**మాజీ డీసీసీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి**



చేవెళ్ల, మార్చి 18, ప్రజాపాలన ప్రతినిధి:చేవెళ్ల లో ఏర్పాటు చేసిన కేరళ ఆయుర్వేద కొటకల్ వైద్యాన్ని వినియోగించుకుని ప్రజలు మరింత ఆరోగ్యంగా ఉండాలని చేవెళ్ల సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకట స్వామి అన్నారు. గురువారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో జర్నలిస్టు కాలనీలో కేరళ ఆయుర్వేద వైద్య సెంటర్ ను ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలో కేంద్రంలో కేరళ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ ఆయుర్వేద సెంటర్ ను నెలకొల్పడం అభినందనీయమని వారు కొనియాడారు. కేరళ ఆయుర్వేద కోటకల్ వైద్యం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. అతి తక్కువ ఖర్చుతో విలువైన ప్రాణాన్ని కాపాడుకునేందుకు ఆయుర్వేద వైద్యం ప్రధానమని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఆయుర్వేద వైద్యంకు ఎంత ప్రాధాన్యత ఉందో చెప్పిన మాటలను వారు గుర్తు చేశారు. ఆయుర్వేదం లో కోటాకల్ కేరళ వైద్యం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేరీరుతుందని తెలిపారు. వివిధరకాల రకాల దీర్ఘకాలిక వ్యాధులు, మరెన్నో ఆరోగ్య సమస్యలు కూడా పరిష్కరిస్తామని డాక్టర్ రాజేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలస్టు కడమంచి నారాయణ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన టిఆర్ఎస్ మండల నాయకులు



మధిర మార్చి 18 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కొంగర శ్రీకాంత్ కి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 36 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఈ రోజు వారి సొంత గ్రామానికి వెళ్లి టిఆర్ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కార్యదర్శి బొగ్గులు భాస్కర్ రెడ్డి,కోన నరేందర్ రెడ్డి, చావా వేణు, మల్లారం టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమల్ల సురేష్, పీర్ సాయిబు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గారు మా మొర అలకించండి



మధిర మార్చి 18 ప్రజా ప్రతినిది : మధిర పట్టణం లో స్వేరా విహారం చేస్తున్న పందులులిమధిర పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధిలోగల . సంధ్య షో రూమ్ వెనుక ఉన్న కాలనీవాసులు. భయభ్రాంతులకు గురవుతున్నారు ఎందుకనగా అక్కడ నివసించే ప్రాంత ప్రజలు పందుల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా. మనుషులు లేనప్పుడు అవి ఇళ్లల్లోకి చొరబడటం జరుగుతుంది. అసలే కరోనా భయంతో ప్రజలు విలవిల్లాడుతున్న సందర్భంలో ఇలా పందులు స్వైర విహారం చేయడం ప్రమాదకరంగా మారుతుంది దీనిమీద ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించగలరని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు...


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**


**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |

# మళ్లీ జనసేనానిగా జేడీ

**విశాఖపట్టణం, మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** జేడీ లక్ష్మీనారాయణ అంటేనే జనాలకు తెలుస్తుంది. నిజానికి ఆయన అసలు పేరు వీవీ లక్ష్మీనారాయణ. సీబీఐలో జేడీగా పనిచేసి పదోన్నతి మీద మహారాష్ట్రాకు వెళ్ళినా ఆయన తెలుగు జనాలకు ఎప్పటికీ జేడీనే. ఆయన పలు రాజకీయ కేసులను చూడడం వల్ల వచ్చిన ఫోకస్ అది. ఇక జేడీ లక్ష్మీనారాయణ 2019 ఎన్నికల వేళ రాజకీయ అవతారం ఎత్తి విశాఖ ఎంపీగా జనసేన తరఫున పోటీ చేసి రెండున్నర లక్షలకు పైగా ఓట్లు తెచ్చుకున్నారు. ఆయనకు యూత్ లో బాగానే ఫాలోయింగ్ ఉంది. వెనక బలమైన కాస్ట్ బ్యాక్ గ్రౌండ్ కూడా ఉంది. అందువల్ల ఈసారి పోటీ చేస్తే హిట్ అవడం ఖాయమని అంటున్నారు. జేడీ లక్ష్మీ నారాయణ మేధావి వర్గానికి చెందిన వారు. రాజకీయాల్లో ఆయన నిలదొక్కుకోకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇక పార్టీ పెడదామనుకున్నా అనుకూలించని సీన్ ఏపీలో ఉంది. మరో వైపు చూస్తే సార్వత్రిక ఎన్నికలు జరిగి అపుడే రెండేళ్ళు గడచిపోయాయి. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న జేడీ లక్ష్మీనారాయణ లాంటి వారికి మిగిలిన కాలం అతి కీలకమైనది. అందుకే ఆయన చూపు జనసేన మీద పడింది అంటున్నారు. అయితే ఆయన సరిగ్గా ఆరు నెలల క్రితం వదిలేసిన పార్టీ జనసేన. మరిపుడు ఆయనే అక్కడకి వచ్చివాలడం అంటే రాజకీయంగా సంచలనమే. తన చుట్టూ ఏ రకమైన అడ్డుగోడలు ఏవీ లేవని, పైగా తాను ఎవరినీ వ్యతిరేక భావజాలంతో చూడనని ఈ మధ్య ఒక మీడియా ఇంటర్వ్యూలో జేడీ లక్ష్మీనారాయణ తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టారు. అంటే తాను మళ్ళీ జనసేనలో చేరవచ్చు ఆయన బలమైన సంకేతాలు ఇచ్చేశారు అంటున్నారు. తనకు పవన్ తో కానీ ఎవరితో కానీ ఏ రకమైన వ్యక్తిగత విభేదాలు లేవని జేడీ లక్ష్మీనారాయణ చెప్పడం ఈ సందర్భంగా గమనార్హం. పైగా జనసేనలో ఉన్న నాయకులు అంతా తనను తరచూ కలుస్తూ ఉంటారని, ఆ బంధాలు కొనసాగుతున్నాయని కూడా చెప్పుకొచ్చారు. ఇక భూమి గుండ్రంగా ఉందని ఈ మాజీ పోలీస్ అధికారి నిరూపిస్తున్నారు. తాను వదిలేసి వచ్చిన పార్టీయే మళ్ళీ ముద్దు అంటున్నారు. ఇక విశాఖ నుంచి మరో మారు ఎంపీగా పోటీ చేయాలన్నది ఆయన కోరిక. దానికి సరైన పార్టీ జనసేన అని కూడా భావిస్తున్నారు. జేడీ లక్ష్మీనారాయణ ముందు చూస్తే వైసీపీ, టీడీపీ, బీజేపీ వంటి ఆప్షన్లు ఉన్నాయి. ఇందులో వైసీపీలోకి ఆయన పిలిచినా వెళ్ళరు. దానికి కారణాలు కూడా అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీలోకి వెళ్దామనుకుంటే వైసీపీ నుంచి కార్నర్ అవుతారు. బీజేపీ విషయానికి వస్తే జనసేనతో ఎటూ పొత్తు ఉంది. పైగా బీజేపీ కంటే ఏపీలో బెటర్ పొజిషన్ లో ఉన్న పార్టీ. దాంతో పాటు తాను గతంలో ఉన్న పార్టీ కావడంతో సులువుగానే అక్కడకి తిరిగి రావచ్చు అన్న నమ్మకంతోనే జేడీ లక్ష్మీనారాయణ పవన్ వైపు చూస్తున్నారు అని అంటున్నారు. మరి పవన్ రారమ్మని పిలిస్తే చాలు ఈ మాజీ పోలీస్ సార్ జనసైనికుడు అవుతారన్న మాటేగా.

# మళ్లీ జనాల్లోకి చంద్రబాబు



**ఏలూరు, మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును ఒక విషయంలో మాత్రం మెచ్చుకోకుండా ఉండలేం. ఆయన కష్టించే పనితీరు అందరినీ ఆకట్టుకుంటుంది. గ్లామర్ లేకపోయినా చంద్రబాబులో జనాలకు నచ్చింది కష్టపడేతత్వమే. ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన నిత్యం ప్రజల్లోనే ఉండేందుకు ప్రయత్నిస్తారు. కరోనా సమయంలో వయసు రీత్యా బయటకు రాలేకపోయి ఉండవచ్చు కాని, ఆయన క్షణం కూడా ఇంట్లో ఉండేందుకు ఇష్టపడరు. రాజకీయమే జీవితంగా పనిచేస్తారు. గత ఇరవై నెలలుగా చంద్రబాబును చూసిన ఎవరికైనా అయ్యో పాపం అనిపించక మానదు. ఎన్నికలలో ఓటమి పాలవుతున్నామని తెలిసీ ఆయన నిరంతరం పోరాడుతూనే ఉంటారు. 70 ఏళ్ల వయసులో పది గంటల పాటు తిరుపతి ఎయిర్ పోర్టులో ధర్నా చేయడం అంటే సామాన్య విషయం కాదు. తాను రాష్ట్రం కోసమే అని ఆయన చెబుతున్నా పార్టీ కోసం, తన కుటుంబం కోసమే కష్టపడుతున్నారు. కానీ మిగిలిన రాజకీయనేతలకు చంద్రబాబు పూర్తిగా భిన్నంగా కన్పిస్తారు. పదవుల్లో ఉంటే ఒకరకంగా, లేకుంటే మరో రకంగా రెస్ట్ మోడ్ లోకి వెళ్లిపోయే నేతలు మన కళ్లముందు అనేక మంది ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తీసుకుంటే ఉద్యమ సమయంలోనూ ఆయన పెద్దగా బయటకు వచ్చింది లేదు. ఇంట్లో ఉండి నడిపించారు. ఇక ముఖ్యమంత్రి అయ్యాక కూడా పెద్దగా ప్రజల్లోకి వచ్చి చేసింది లేదు. ప్రగతిభవన్ నుంచే పాలన సాగిస్తున్నారు. కానీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నా నిత్యం ప్రజల్లో ఉండేందుకే ఎక్కువగా ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి జగన్ సయితం సీఎం అయ్యాక పెద్దగా జనంలోకి రావడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా కార్యాలయం నుంచే ముగించారు. కానీ చంద్రబాబు అలా కాదు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. సరే గెలుపోటములు పక్కన పెడితే చంద్రబాబు చెమటోడుస్తున్న తీరు మాత్రం ముచ్చటేస్తుంది. గెలిచినా, గెలవకపోయినా ఆయన పడుతున్న కష్టాన్ని మాత్రం పొగడకుండా ఉండలేం. ఆయన పాలనలో ఏం జరిగింది అన్నది చర్చ అనవసరం. ఇప్పుడు ఆయన పడే కష్టం భవిష్యత్ లో పార్టీకి మాత్రం లబ్ది చేకూరుస్తుందని మాత్రం ఖచ్చితంగా చెప్పొచ్చు.

# జంక్షన్‌లో జనసేనాని

**విజయవాడ, మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** మలం పువ్వు చెంతనుంటే చాలు ఏపీలో అధికారంలోకి రావచ్చు అని జనసేనాని పవన్ కళ్యాణ్ తన లెక్కలేవో తాను వేసుకున్నారు. అది కూడా బంపర్ మెజారిటీతో మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న నిర్ణయం ఇది. ఇపుడు రెండేళ్ళకు మోడీ రెండవ విడత పాలన దగ్గరపడుతోంది. మొదటిసారి సంగతేమో కానీ సెకండ్ టెర్మ్ లో మాత్రం మోడీ మీద జనాలకు బాగానే మోజు తగ్గిపోయింది. దాంతో పాటుగా ఇంతకంటే మించిన సమయం లేదని మోడీ మాస్టార్ హడావుడిగా కఠిన నిర్ణయాలను ఒక్కోటిగా తీసేసుకుంటున్నారు. ఈ పరిణామాలతో దేశం సంగతి ఎలా ఉన్నా ఏపీలో మాత్రం జనసేన ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇక ఏపీకి ప్రాణప్రదంగా మారిన విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేస్తామంటూ చావు కబురు కేంద్రం చల్లగా చెప్పేసింది. ఈ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు కేంద్రం మీదకు దాదాపుగా దండెత్తి దడపుట్టిస్తున్నాయి. కానీ బీజేపీ మౌనంగా ఉంటే దోస్తీ కట్టిన నేరానికి జనసేన కూడా ఏం చేయలేని నిస్సహాయతతో నిలిచింది. ఇపుడు కనుక పవన్ కల్యాణ్ బీజేపీ సంకెళ్ళను తెంచుకుని బయటకు వస్తే ఎంతగా అయినా చెలరేగిపోవచ్చు. నిజానికి చంద్రబాబుకు జగన్ కి ఉన్న భయాలు ఏవీ బీజేపీతో పవన్ కి లేవు. తాజాగా రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్ విశాఖ ఉక్కు ఉద్యమాన్ని తన స్వాధీనంలోకి తీసుకుంటే జనసేనకు మంచి బేస్ ఏర్పడేది. ఇక రాజకీయాల్లో నిన్నటిలా నేడు ఉండదు. అలాగే రేపు ఉండదు, 2014 నాటికి మోడీ ప్రభ మధ్యాహ్న మార్తాండుడి మాదిరిగా వెలిగిపోతోంది. నాడు ఎన్నికల్లో పోటీ చేయకుండా పక్క వాయిద్యానికే పవన్ కల్యాణ్ పరిమితం అయ్యారు. ఇక 2019 నాటికి బీజేపీ మీద ఏపీలో జనాలకు కోపం వున్నా పవన్ పొత్తు పెట్టుకుని ఉంటే కూటమికి కొంత అయినా మేలు జరిగేది. ఇపుడు 2024 నాటికి అంటూ పవన్ చాలా తొందరగానే వెళ్ళి బీజేపీతో చేతులు కలిపేశారు. రెండు సార్లు మోడీని ఆదరించిన దేశ జనం ఈసారి మూడ్ మార్చుకుంటే బీజేపీ పాటు పవన్ కల్యాణ్ పార్టీ కూడా నిండా మునిగిపోతుంది. అయినా పవన్ ఏ రకమైన సమీకరణలు నమ్ముకున్నారో ఏమో కానీ కమలం నీడను వీడడంలేదు అంటున్నారు. ఇక ఏపీలో వినిపిస్తున్న మాట ఏంటి అంటే టీడీపీ జన సేన, వామపక్షాలు కలిస్తే కచ్చితమైన కాంబోగా వైసీపీకి ఎదురు నిలు స్తుందని. అయితే బీజేపీ ఏపీకి తీరని అన్యాయం చేస్తున్న వేళ నోరు మెదపకుండా ఎన్నికల ముందు వెళ్ళి ఆయా పార్టీలతో పవన్ కల్యాణ్ పొత్తు పెట్టుకున్నా ఫలితం ఉండదని కూడా అంటున్నారు. పవన్ కనుక రాజకీయంగా దూకుడు చేయాలంటే ఇప్పటికిపుడే బీజేపీ బంధం తెంచుకుని బయటకు వస్తేనే ఆయనకూ జనసేనకు భవిష్యత్తు ఉంటుం దని అంటున్నారు. మరి ఇప్పటికే రాజకీయంగా ఎన్నో తప్పటడుగులు వేసిన పవన్ కల్యాణ్ ఈసారి అయినా తెలివిడి చూపిస్తారా అన్నదే ఇక్కడ చర్చ.

# సంక్షేమమే తారక మంత్రమా

**గుంటూరు, మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఏపీ జనాలకు సంక్షేమ పథకాల కోసమే అప్పులు చేశాం తప్ప మరోటి కాదు అంటున్నారు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గర రాజేంద్రనాథ్ రెడ్డి. అప్పులు తెచ్చి తాము దుర్వినియోగం చేయలేదని కూడా ఆయన అంటున్నారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలోకే నగదు బదిలీ అవుతోందని కూడా గుర్తు చేస్తున్నారు. ఇక కరోనా వేళ కూడా తాము ఏ ఒక్క వధకాన్ని వదలకుండా జనాలకు సక్సెస్ ఫుల్ గా అందచేశామని చెబుతున్నారు. సరే ఇచ్చే వారుంటే పుచ్చుకునే వారుంటారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో పెద్ద ఎత్తున సంక్షేమ రాజ్యం నడుస్తోంది అంటే దేశం మొత్తం ఏపీ వైపు నాడు చూసింది. శభాష్ అని కూడా అంది. అయితే ఆ ఆందం, గర్వం ఎక్కువ కాలం నిలువలేదు. ఇపుడు కూడా దేశం మరో మారు ఏపీ గురించి చర్చించుకుంటోంది. ఏపీ అప్పుల కుప్ప అయిందని కాగ్ బయటపెట్టిన నివేదికను చూసి ఎకసెక్కమాడుతోంది కూడా. ఏపీ బడాయి వెనక ఇంత కథ ఉందా అని కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది కూడా. దీంతో పాటే ఏపీని శభాష్ అన్న నోళ్ళే ఇది కూడా ఒక ఘనతేనా అంటున్నాయి. సంక్షేమ పథకాలు వైసీపీకి రాజకీయంగా పనికివచ్చాయా అన్నదే ఇపుడు పెద్ద చర్చ. ఏ ప్రభుత్వం వచ్చినా ఎన్ని పథకాలు ఇచ్చినా కూడా జనం కాదనకుండా తీసుకుంటారు. కానీ ఓటు వేసే అవకాశం వచ్చినపుడు నిర్మొహమాటంగా తమ తీర్పుని వెల్లడిస్తారు. ఇక వైసీపీకి కూడా తమ సంక్షేమం మీద నమ్మకం లేనట్లుగా ఉంది. అందుకే ఏకగ్రీవాల వైపే ఎక్కువగా దృష్టి సారించింది అని ప్రత్యర్థుల నుంచి విమర్శలు ఎటూ ఉన్నాయి. సంక్షేమానికి ఓట్లు రాలుతాయా? అంటే నూటికి నూరు పాళ్ళూ అవును అని కానీ కాదని కానీ చెప్పలేని స్థితి ఉందిపుడు. ఏపీ కొత్త రాష్ట్రం కిందనే లెక్క. మరో వైపు చూస్తే కేంద్ర సాయం లేదు. ఇంకో వైపు చంద్రబాబు తన ప్రయారిటీలతో నాడు అప్పులు తెచ్చి ఏపీని ఇబ్బందులలోకి నెట్టారు. ఇపుడు జగన్ అప్పులు తెచ్చి జనాలకే ఇస్తున్నారు. అది పేదల వరకూ బాగానే ఉన్నా అనర్హులు కూడా ఈ లిస్ట్ లో చేరి లబ్ది పొందుతున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇన్నేసి పథకాలు కూడా అవసరం లేదన్న మాట కూడా మేధావుల నుంచి ఉంది. ఇక ఏపీలో రాబడి వచ్చే రంగాల మీద ప్రభుత్వం ఇంకా ఫోకస్ సరిగ్గా పెట్టడంలేదని ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను బట్టి తెలుస్తోంది. ఓ వైపు పెట్రోల్ డీజిల్ ధరలు నింగినంటున్నా ఏపీకి ఆదాయంగా వచ్చింది అరవై శాతమే అని లెక్కలు చెబుతున్నాయి. అలాగే మద్యం విషయంలో కూడా అనుకున్న ఆదాయం రాలేదు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల, వాణిజ్య పన్నుల ద్వారా ఆదాయం పూర్తిగా తెచ్చుకోలేకపోతోంది అంటే జగన్ సర్కార్ ఫెయిల్యూర్ కిందనే లెక్క కట్టారు. మరో మూడేళ్ళ సమయం ఉంది కాబట్టి ఇకనైనా కేంద్రం నుంచి రావాల్సిన వాటి కోసం పోరాడాలి. ఏపీలో కొత్త ఆదాయ మార్గాలు అన్వేషించాలి. అంతే తప్ప అప్పులు తెచ్చాం మీ కోసమే అంటే జనాలు ఏదో నాడు రివర్స్ అవడం ఖాయమే.

# తాడిపత్రి మున్సిపాలిటీ తెదేపా కైవసం

**తాడిపత్రి మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి):** అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఉత్కంఠకు తెరపడింది. అనూహ్య పరిణామాల మధ్య ఈ మున్సిపాలిటీని తెదేపా కైవసం చేసుకుంది. పురపాలిక ఛైర్మన్గా తెదేపా కౌన్సిలర్ జేసీ ప్రభాకర్రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్గా సరస్వతిని ఎన్నుకున్నారు. తెదేపాకు ఉన్న 18 మంది కౌన్సిలర్ల బలానికి తోడు సీపీఐ, స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఇవ్వడంతో ప్రభాకర్రెడ్డి ఛైర్మన్గా ఎన్నికయ్యారు. మూడు రోజుల కిందట ఎమ్మెల్సీల ఎక్స్‌అఫీషియో ఓట్లను మున్సిపల్ కమిషనర్ తిరస్కరించిన నాటి నుంచి ఈ ఛైర్మన్ పీఠంపై ఉత్కంఠ నెలకొంది. జేసీ ప్రభాకర్రెడ్డి ఎన్నికతో దీనికి తెరపడింది. ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు శిబిరాలు సైతం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాడిపత్రి పురపాలికలోని 36 వార్డుల్లో రెండు వైకాపాకు ఏకగ్రీవమయ్యాయి. 34 వార్డులకు ఎన్నికలు జరగ్గా.. తెదేపా 18, వైకాపా 14, సీపీఐ, స్వతంత్రులు తలొకటి గెలుచుకున్నారు. ముందు నుంచే సీపీఐ, స్వతంత్ర అభ్యర్థులు తెదేపాకు అనుకూలంగా ఉన్నారు. వైకాపాకు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ రంగయ్య నమోదు చేసుకున్నారు. దీంతో ఆ పార్టీబలం 18కి చేరింది. తెదేపా తరఫున ఎమ్మెల్సీ దీపక్రెడ్డి ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా నమోదు చేసుకోవడంతో తెదేపా సొంతబలం 19 అవుతుందని భావించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ దీపక్ రెడ్డి ఓటును తిరస్కరించిన విషయం తెలిసిందే.

# అసహనంతో పిల్లి సుభాష్ చంద్రబోస్



**కాకినాడ, మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** పిల్లి సుభాష్ చంద్రబోస్. వైసీపీ రాజ్యసభ సభ్యుడు. గత కొంతకాలంగా ఆయన మౌనంగానే ఉంటున్నారు. శాసనమండలి రద్దు చేస్తామని చెప్పిన జగన్ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను రాజ్యసభకు పంపారు. అయితే శాసనమండలి రద్దు కాలేదు. ఇప్పట్లో రద్దు అయ్యే అవకాశం లేదు. జగన్ వరసపెట్టి మండలి సభ్యులకు అవకాశం కల్పిస్తున్నారు. తన మంత్రి పదవి మండలి రద్దు కారణంగా ఊడిపోవడం, మండలి పై నేటికీ నిర్ణయం వెలువడకపోవడంతో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఒకింత అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. పిల్లి సుభాష్ చంద్రబోస్ గత ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ జగన్ వెంటనే ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలో చేర్చుకున్నారు. నీతిమంతమైన నేత కావడం, తననే నమ్ముకుని ఉండటంతో ప్రజా బలం లేకపోయినా జగన్ ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు. అయితే మండలి రద్దు పేరుతో ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించారు. మండలి రద్దు చేస్తున్నట్లు శాసనసభలో తీర్మానం చేసి ఏడాది కావస్తున్నా దానిపై ఎటువంటి నిర్ణయం వెలువడలేదు. దీనిపై జగన్ తొందరపడ్డారేమోనన్న భావన పిల్లి సుభాష్ చంద్రబోస్ లో ఉంది. తాను మంత్రి వర్గం నుంచి తప్పుకోవడంతో రామచంద్రపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వేణుగోపాల కృష్ణకు పదవి లభించింది. తొలిసారి ఎమ్మెల్యే అయినా ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం కూడా పిల్లి సుభాష్ చంద్రబోస్ కు నచ్చ లేదు. దీంతో పాటు తోట త్రిమూర్తులను పార్టీలోకి చేర్చుకోవడాన్ని కూడా ఆయన ఇష్టపడలేదు. ఇలా ఆయన అన్ని రకాలుగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ మధ్య కాకినాడ ఎమ్మెల్యే దారపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో వాగ్వాదం కూడా ఈ అసహనానికి కారణమంటున్నారు. అలాగే తోట త్రిమూర్తుల శిరోముండనం కేసులో కూడా హోంమంత్రి కి పిల్లి సుభాష్ చంద్రబోస్ లేఖ రాయడం కూడా పార్టీలో వివాదంగా మారింది. జగన్ తొందరపడి తనను మంత్రి వర్గం నుంచి తప్పించారన్న అసంతృప్తిలో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారని సమాచారం. అందుకే ఆయన స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా దూరంగా ఉంటున్నారు. రాజ్యసభ పదవితో ఆయన సంతృప్తి పడటం లేదని తెలుస్తోంది. మరి పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇప్పటికైనా యాక్టివ్ అవుతారా? లేదా? అన్నది చూడాలి.

# ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం..

## నకిలీ ,బోగస్ ఓట్లకు చెక్


*కేంద్రం సంచలన నిర్ణయం*

**న్యూ డిల్లీ మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఓటర్ ఐడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది... ఇక నుంచి ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం చేయనున్నట్టు కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్. లోక్‌సభలో వెల్లడించారు. ఎంపీ దయానిధి మారన్ వేసిన ప్రశ్నకు లోక్‌సభలో సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్.. ఇకపై ఓటర్ ఐడీకి ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేస్తామని తెలిపారు.. ఓటు హక్కు పరిరక్షణకు వీలుగా ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు వెల్లడించిన కేంద్ర మంత్రి.. ఇకపై ఎవరు ఓటు వేశారో.. ఎవరు వేయలేదో కూడా తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. కాగా, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఎప్పటికప్పుడు బోగస్ కార్డులు బటయపడుతూనే ఉన్నాయి.. మరోవైపు.. తమ ఓటు గల్లంతు అయ్యిందంటూ ఆందోళన వ్యక్తం చేసేవారు కూడా లేకపోలేదు.. ఎన్నికలకు వచ్చిన ప్రతీసారి ఇది ఎన్నికల సంఘానికి పెద్ద తలనొప్పిగా మారింది. జాగ్రత్తలు తీసుకుంటున్నా బోగస్ కార్డులను ఈసీ నియంత్రించలేకపోతోంది. అయితే, బోగస్ కార్డులను అరికట్టేందుకు ఓటర్ గుర్తింపు కార్డులను ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేయాలని ఇప్పటికే న్యాయ శాఖకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. ఓటర్ కార్డును ఆధార్ తో లింక్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులు బోగస్ ఓట్లను సులభంగా తీసేయొచ్చనని పేర్కొంది. ఇక ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయడం వల్ల ఒక్కొక్కరికి ఒక్క ఓటు మాత్రమే పరిమితం అవుతుందని కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది.

# సీఐడీ కార్యాలయానికి ఎమ్మెల్యే ఆళ్ల

**విజయవాడ మార్చి 18, (ప్రజాపాలన ప్రతినిధి) :** మంగళగిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి 160 సీఆర్పీసీ ప్రకారం ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. అమరావతి భూములు విషయంలో తనకందిన సమాచారం, తన వద్దకు రైతులు తీసుకొచ్చిన అంశాలను బేస్ చేసుకుని.. ఏదైతే కేసు ఫైల్ చేశారో.. ఆ వివరాలు, ఆధారాలను సమర్పించాలని సీఐడీ సూచించింది. దిని నిమితమై ఈ రోజు విజయవాడ సత్యనారాయణ పురంలోని సి ఐ డి కార్యాలయా లో విచారణకు హచ్చారైన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి. రైతుల ఫిర్యాదుతోనే రాజధాని భూముల అక్రమాలపై ఆళ్ల కంప్లైంట్ చేసిన విషయం తెలిసిందే. ఆళ్లకు ఫిర్యాదు చేసిన రైతులు ఎవరనే చర్చ ఊపందుకుంది. బేతపూడి, ఎర్రబాలెం, నవులూరుకు రైతులుగా ప్రచారం జరుగుతుంది. కాగా ఆఖ సూర్యభాస్కర్ ఆధ్వర్యంలో ఈ కేసులో ప్రాథమిక విచారణ కొనసాగుతుంది. త్వరలో రైతుల స్టేట్మెంట్ సీఐడీ రికార్డు చేయనుంది. ఈ కేసులో ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి నోటీసులు జారీ చేశారు సీఐడీ అధికారులు. విచారణకు హాజరుకావలసిందిగా నోటీసులు జారీ చేశారు. ఇక 41 సీఆర్పీసీ కింద మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నోటీసులు ఇచ్చామన్నారు సీఐడీ చీఫ్ సునీల్కుమార్. చంద్రబాబుపై 120బి, 166, 167, 217 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి నారాయణకు కూడా 41 సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేశారు సీఐడీ అధికారులు.

## రాంచరణ్ బర్త్ డే 'సెలెబ్రేషన్స్'కు రంగం సిద్ధమైంది..!



సినీఇండస్ట్రీలో అభిమాన హీరోల పుట్టినరోజు వేడుకలను అభిమానులు సెలెబ్రేట్ చేసుకోవడం మామూలే. కొన్నేళ్లుగా తమ ఫేవరేట్ హీరోల పుట్టినరోజును ఫ్యాన్స్ సెలెబ్రేట్ చేసుకోవడం చూస్తూనే ఉన్నాం. తాజాగా మెగాపవర్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజును ఘనంగా సెలెబ్రేట్ చేసేందుకు రాంచరణ్ ఫ్యాన్స్.. రాంచరణ్ యువశక్తి బ్యాచ్ సిద్ధం అవుతోంది. అదికూడా మామూలుగా కాదు. ఏకంగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో మార్చ్ 26న జరుపనున్నట్లు సమాచారం. ఈ వేడుకకు రాంచరణ్ తో పాటు పలువురు మెగాఫ్యామిలీ వారు కూడా హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాంచరణ్ ఫ్యాన్స్ పుట్టినరోజు ఏర్పాట్లు మొదలు పెట్టేసారట. నిజానికి మార్చ్ 27న చరణ్ పుట్టినరోజు. ఈ ఏడాది పుట్టినరోజుతో రాంచరణ్ ముప్పఆరో పడిలో అడుగు పెట్టనున్నాడు. అయితే రాంచరణ్ యువశక్తి గ్రూప్ ఇప్పటికే పేదలకు సాయం చేసే కార్యక్రమాలతో పాటు జనాలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సామాజిక సేవలలో ఎల్లప్పుడూ యాక్టీవ్ గా ఉంటూ సాయం అందిస్తున్న అభిమానుల కోసం రాంచరణ్ కూడా పుట్టినరోజును వారితో జరుపుకోవాలని భావిస్తున్నాడట. ప్రస్తుతం రాంచరణ్.. రాజమౌళి దర్శకత్వంలో ఆర్ఆర్ఆర్ సినిమాలో నటిస్తూనే మరోవైపు మెగాస్టార్ ఆచార్య సినిమాలో షూట్ ఫినిష్ చేసుకున్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో రాంచరణ్ అల్లూరి సీతారామరాజుగా కనిపించనున్నాడు. గతేడాది రాంచరణ్ పుట్టినరోజు కానుకగా రాజమౌళి బృందం ఇంట్రడక్షన్ ప్రోమో రిలీజ్ చేసింది. మరి ఈసారి కూడా అలాంటిది ఏదైనా ఉందేమో చూడాలి!

## తెల్లవారితే గురువారాన్ని ఆదుకోబోతున్న యంగ్ టైగర్..!



కీరవాణి తనయుడు 'మత్తు వదలరా' ఫేమ్ శ్రీ సింహా కోడూరి నటిస్తున్న లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ "తెల్లవారితే గురువారం". సాయి కొర్రపాటి సమర్పిస్తున్న ఈ సినిమాని వారాహి చలన చిత్రం - లౌక్య ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై రజని కొర్రపాటి - రవీంద్ర బెనర్జీ ముప్పనేని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

మణికాంత్ అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం లో చిత్రా శుక్లా - మిషా నారంగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మార్చి 27న ఈ సినిమాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 21న గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. 'తెల్లవారితే గురువారం' ప్రీ రిలీజ్ ఈవెంట్ కి యంగ్ టైగర్ ఎన్టీఆర్ - దర్శకధీరుడు రాజమౌళి చీఫ్ గెస్టులుగా హాజరుకానున్నారు. కీరవాణి - రాజమౌళి కోసమే తారక్ ఈ కార్యక్రమానికి రాబోతున్నాడు. వాస్తవానికి ఇలాంటి ఈవెంట్లు సినిమా మీద హైప్ బాగానే తీసుకొస్తున్నాయి కానీ.. ఇలా వచ్చిన బజ్ ఎక్కువ రోజులు ఉండటం లేదు.

ఆ తరువాత ఈ సినిమా నుంచి వచ్చే పాటలు వగైరా పబ్లిసిటీ కంటెంట్ మీదనే ఆధారపడి ఉంటాయి. మరి ఇప్పుడు యంగ్ టైగర్ రాక 'తెల్లవారితే గురువారం' చిత్రానికి శుక్రవారం ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందో చూడాలి. ఇకపోతే ఈ చిత్రానికి కీరవాణి మరో తనయుడు కాళభైరవ సంగీతం సమకూరుస్తున్నారు. సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించగా.. సత్య ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. రాజీవ్ కనకాల - సత్య - అజయ్ ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు.

## అదే జరిగితే కరోనా టీకాలు వేయిస్తా: కాజల్ అగర్వాల్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ కొన్నిసార్లు హీరోయిన్స్ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ హైలైట్ అవుతుంటారు. మరికొందరు తమ బ్యూటీతో హైలైట్ అవుతారు. ఇంకొందరు సెల్ఫ్ డబ్బా కొట్టుకొని హైలైట్ అవుతుంటారు. కానీ కొందరు మాత్రమే మంచిని మాటల్లో చెప్పి ఆహా అనిపిస్తారు. ఇదంతా ఇప్పుడెందుకు అనుకుంటే.. కాజల్ అలానే చేసింది మరి. ఇటీవలే కాజల్ నటించిన మోసగాళ్లు ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఆ సినిమా కోట్ల కుంభ కోణం చుట్టూ తిరుగుతుంది. కాబట్టి అలాంటి ప్రశ్ననే కాజల్ ఫేస్ చేసింది. ఒక్కసారిగా వేలకోట్లు వస్తే ఏం చేస్తారు? అనే ప్రశ్నకు కాజల్ అదిరిపోయే సమాధానం ఇచ్చింది. 'అన్ని కోట్లు వస్తే ఏం చేస్తానో తెలియదు కానీ ఆ కోట్ల రూపాయలతో ముందుగా జనాలందరికి కరోనా వాక్సిన్ వేయిస్తాను. అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటూ పనులు చేసుకోగలరు. ఇదేదో అందాలపోటీ అన్నట్లుగా భావించ ట్లేదు. నాకు అనిపించింది చెప్పాను అంతే' అంటూ అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాజల్ సమాధానంతో ఆమె సేవాగుణం మరోసారి బయటపడిందని అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం అందరికి అవసరమైన కరోనా వాక్సిన్ గుర్తుచేసి అందరి మనసులు దోచుకుంది కాజల్. మార్చ్ 19న మంచు విష్ణు కాజల్ నటించిన మోసగాళ్లు సినిమా పాన్ ఇండియా లెవెల్లో విడుదల అవుతోంది. ఇదేగాక కాజల్ ప్రస్తుతం మెగాస్టార్ ఆచార్య సినిమాలో కమల్ హాసన్ ఇండియన్-2లో కూడా నటిస్తోంది. ఇప్పుడైతే మోసగాళ్లు ప్రమోషన్స్ తో బిజీగా ఉంది కాజల్.

## క్రేజ్ ని క్యాష్ చేసుకుంటున్న జాతిరత్నం..?



ఇండస్ట్రీలో ఎటువంటి బ్యాక్గ్రౌండ్ లేకుండా అడుగుపెట్టి సక్సెస్ అయిన వారిలో యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి ఒకరు. కెరీర్ స్టార్టింగ్ లో కొన్ని సినిమాలలో సపోర్టింగ్ రోల్స్ లో మెప్పించిన నవీన్.. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' సినిమాతో హీరోగా మారాడు. ఫస్ట్ సినిమా సూపర్ హిట్ అవడమే కాకుండా వెంటనే 'చిచోరె' సినిమాతో బాలీవుడ్ లో కూడా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో తాజాగా 'జాతిరత్నాలు' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారిపోయాడు. 'జాతి రత్నాలు' సినిమా వచ్చి వారం అవుతున్నా తెలుగు రాష్ట్రాల్లో చాలా థియేటర్స్ లో హౌస్ఫుల్ బోర్డులు పెడుతున్నారు. చాలా రోజుల తర్వాత కడుపుబ్బా నవ్వించే కామెడీ సినిమా వచ్చిందంటూ ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రూ.27 కోట్లకు పైగా వసూళ్లు సాధించిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి ఈ సినిమాతో నవీన్ పొలిశెట్టి క్రేజీ హీరోగా మారిపోయాడని చెప్పవచ్చు. దీంతో ఇప్పుడు మన జాతిరత్నం రెమ్యునరేషన్ పెంచేశాడని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. 'జాతిరత్నాలు' విజయంతో నవీన్ కి వరుస ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తోంది. అయితే ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకునే క్రమంలో యువ హీరో పారితోషికం పెంచేసాడని అంటున్నారు. ఇప్పటికే 'రారా కృష్ణయ్య' ఫేమ్ మహేశ్ తో ఓ సినిమాకి అంగీకారం తెలిపాడని వార్తలు వస్తున్నాయి. అయితే దీని కోసం నవీన్ భారీగా డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నవీన్ కు ఉన్న క్రేజ్ ని చూసి నిర్మాతలు సైతం ఎంత అడిగినా ఇవ్వడానికి రెడీ అయ్యారట. ఇందులో స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కూడా నటించనున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

## బటన్ లెస్‌లో రకుల్ బోల్డ్ అవతార్





గత కొంతకాలంగా సోషల్ మీడియాల్లో రకుల్ ఫోటోషూట్లు అభిమానుల్లో అంతకంతకు హీట్ పెంచేస్తున్నాయి. సమ్మర్ కి ముందే మంటలు పెట్టేస్తూ నిరంతరం టైట్ ఫిట్ దుస్తుల్లో రకుల్ ఇస్తున్న ట్రీట్ మామూలుగా లేదు. ఇటీవల కిక్ బాక్సింగ్ మిక్స్ డ్ మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేస్తూ ఉన్న వీడియోల్ని రకుల్ షేర్ చేయగా అవి వైరల్ అయ్యాయి. తాజాగా మరో హాట్ కవర్ షూట్ ని రకుల్ ఇన్ స్టాలో షేర్ చేసారు. ఇట్స్ కవర్ టైమ్! అంటూ కుర్రాళ్ల మతి చెడే కవర్ ఫోటోని షేర్ చేయగా అంతర్జాలంలో వైరల్ గా మారింది. రకుల్ ఎలైట్ మ్యాగజైన్ ఫోటోషూట్ లో ఎంతో సింపుల్ గా వైట్ చారల సూట్ తో ప్రత్యక్షమైంది. అలా బటన్ లెస్ లో కిల్లింగ్ లుక్ తో అగ్గి రాజేసింది. ఆ లైట్ వెయిట్ కోట్ కి తగ్గట్టే సొంపైన మెడలో రెడ్ లవ్ పెండెంట్ ని ధరించింది. రూపానికి తగ్గట్టే కాంబినేషన్ జువెలరీ చెవి రింగులతో ఆకట్టుకుంది. రకుల్ పరువొంపు నయగరాల జాతరకు యూత్ పరేషన్ అయిపోవడం ఖాయం. ఇదంతా డిజైనర్ జువెలరీ బ్రాండ్ ప్రచారం కోసం. ప్రఖ్యాత వెరోమోడైండియా రూపొందించిన బ్లేజర్ .. ప్రేరణ రాజ్పాల్ చెవిపోగులు కంకణాలు .. డియోర్ పోయసీ నెక్లెస్.. టాన్జెర్.కో చైన్ లింక్ నెక్లెస్ .. అంటూ వాటన్నిటినీ పరిచయం చేసింది రకుల్. కామ్నా మాలిక్ ఎలైట్ మ్యాగజైన్ కి కంటెంట్ డైరెక్టర్ కం ఎడిటర్. ఇంక్ పింక్యాకోలా క్రియేటివ్ డైరెక్టర్ %ఆ% కవర్ డిజైన్... అంటూ రకుల్ టెక్నికల్ డేటాను పరిచయం చేసింది. రకుల్ ప్రస్తుతం వరుసగా బాలీవుడ్ చిత్రాలకు కమిటైంది. వైష్ణవ్ సరసన క్రిష్ దర్శకత్వంలో నటించింది. ఈ మూవీ రిలీజ్ కి రావాల్సి ఉంది. భారతీయుడు 2 అప్ డేట్ కూడా తెలియాల్సి ఉంది.

## ముద్దబంతిలాంటి పిల్ల ఇలాగైపోయిందేంటి?



షాలినీ పాండే పేరు వినగానే 'అర్జున్ రెడ్డి' సినిమా గుర్తుకువస్తుంది. ఈ సినిమాతోనే ఈ అమ్మాయి తెలుగు తెరకి పరిచయమైంది. ఈ సినిమాలో 'ఆ పిల్ల నాది' అంటూ అర్జున్ రెడ్డి చెప్పే డైలాగ్ ఒక రేంజ్ లో పాపులర్ అయింది. ఈ సినిమాలో ఈ పిల్లను చూసిన వాళ్లంతా 'ఆ పిల్ల నాది' అనే అనుకున్నారు. కాకపోతే ఆ విషయం అర్జున్ రెడ్డితో చెప్పలేదు. విశాలమైన కళ్లు .. నీలి మేఘాల్లాంటి కనుబొమలు .. చక్కని నాసిక .. చిక్కని పెదాలతో ఈ అమ్మాయి పిట్టగోడంత తేలికగా కుర్రాళ్ల గుండెగోడలను కూలగొట్టేసింది. కొండపల్లి బొమ్మలాంటి ఈ అమ్మాయి కనుబొమల మధ్యలో కుర్రాళ్లంతా తమ మనసుకు ఊయల కట్టారు. ఆ పిల్ల కాకుండా మరెవరైనా కలలోకి వస్తే బయటికి నెట్టారు. పనసతొన్నలాంటి ఈ అమ్మాయి నీడలో టెంట్ వేసుకుని పడుచుదనమంతా గడిపేయలనే నిర్ణయానికి వచ్చేశారు. పాలపుంతలా .. వెన్నముంతలా కనిపించే ఈ సుందరికి అభిమానిగా పడిఉండటం వల్లనే ఈ జీవితానికి ఒక అర్థం ఉంటుందని భావించారు. తెరపై షాలినీ కనిపిస్తే ఆమె పాత్ర కాకుండా పండుగ వచ్చినట్టుగా ఫీలయ్యారు. థియేటర్లలో ఆమెను వదిలిరావడానికి దిగాలు పడిపోయారు. అంతలా కుర్రాళ్లను ఊపేసిన షాలినీ పాండే తాజాగా ఇన్ స్టాలో ఒక ఫొటోను పోస్ట్ చేసింది. ఈ ఫొటోలో ఆమె బ్లాక్ అండ్ వైట్ కురచ దుస్తులతో కనిపించింది. కావాలని కసరత్తు చేసిందో .. అవకాశాలు లేవని బెంగేపెట్టేసుకుందో తెలియదుగానీ చాలా సన్నబడిపోయింది. ఆ రూపంలో మునుపటి ఆకర్షణ లేదు .. ఆ కళ్లలో మునుపటి కాంతి లేదు. వరుసబెట్టి సినిమాలు చేసిందేమో అలసిపోయింది అనుకోవడానికి అదీ లేదు. ఫిట్ నెస్ కి దూరంగా .. నాజూకుదనానికి భారంగా కనిపించే ఈ ఫొటో చూ స్తే ఆ పిల్ల నాది అనుకున్న కుర్రాళ్లంతా నీరసించిపోవడం .. నిరాశపడిపోవడం ఖాయం.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989